

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 381 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 30 మార్చి 2025 | వెల : 4/-



# ఆశావాహుల ఎదురుచూపు!



- మంత్రివర్గ విస్తరణ... పలు శాఖాల్లో మార్పులు
- రోజురోజుకు రసవత్తరంగా రాజకీయాలు
- మంత్రిత్వ శాఖల భర్తీకి ఏఐసీసీ పచ్చజెండా ఊపినట్లు ప్రచారమైతే జరుగుతోంది
- ఎప్పుడెప్పుడు మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ శ్రేణులలో ఆసక్తి
- విస్తరణ ఎప్పుడు జరిగినా తమ శాఖలను మార్చాలని సిట్టింగ్ మంత్రులు అధిష్టానంపై ఒత్తిడి తెస్తున్నారన్న ప్రచారం
- మరోవైపు పనితీరు ఆధారంగా కొందరు మంత్రుల పోర్టుపోలియోలు మారుస్తారని సమాచారం
- 18 మంది సభ్యులు ఉండాల్సిన తెలంగాణ కేబినెట్లో ప్రస్తుతం ఆరు బెర్తులు ఖాళీ

హైదరాబాద్

తెలంగాణలో రాజకీయాలు రోజురోజుకు రసవత్తరంగా మారుతున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తవుతున్న నేపథ్యంలో ఎప్పుడెప్పుడు మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని ఆశావాహులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. అయితే మంత్రివర్గ విస్తరణ ప్రక్రియ అంతు పట్టడం లేదంటున్నారు. మంత్రిత్వ శాఖల భర్తీకి ఏఐసీసీ పచ్చజెండా ఊపినట్లు ప్రచారమైతే జరుగుతోంది. అయితే విస్తరణ ఎప్పుడు జరిగినా తమ శాఖలను మార్చాలని సిట్టింగ్ మంత్రులు అధిష్టానంపై ఒత్తిడి తెస్తున్నారన్న ప్రచారం ఆసక్తి కరంగా మారింది. మరోవైపు పనితీరు



## ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అనుమతించొద్దు

- ప్రధానికి రాహుల్ లేఖ
- పర్యావరణపరంగా ఎదురయ్యే పరిణామాలను పరిగణనలోకి తీసుకోకుండా, కోస్తాతీర కమ్యూనిటీల తీవ్ర నిరసలను పట్టించుకోకుండా ఆఫ్‌షోర్ మైనింగ్‌ను టెంటర్లు పిలవడం సరికాదు
- ఆఫ్‌షోర్ మైనింగ్‌తో తాము జీవనోపాధి కోల్పోతామంటూ లక్షలాది మంది లక్షలాది మంది మత్స్యకారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు

# రహదారుల అభివృద్ధికి స్పెషల్ ఫోకస్

- ప్రజావసరాలకు అనుగుణంగా లింక్ రోడ్లు....
- భవిష్యత్ అవసరాలకు తగినట్లు విస్తరణ, నూతన రోడ్లు నిర్మించాలి..
- హెచ్ఆర్‌డీసీఎల్ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్

హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా అను సంధాన (లింక్) రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రాజధాని నగరంతో పాటు హెచ్ఎండీఏ పరిధిలో హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (హెచ్ఆర్‌డీసీఎల్) ఆధ్వర్యంలో చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం, ప్రజలు ఎటువంటి అవాంతరాలు లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారుల నిర్మాణం ఉండాలని సీఎం - మిగతా3లో



## హిమాచల్‌తో విద్యుత్ ఒప్పందం

- హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌తో భట్టి విక్రమార్క సమావేశం
- తెలంగాణలో విద్యుత్ డిమాండ్ వేగంగా పెరుగుతోందన్న భట్టివిక్రమార్క
- తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు విద్యుత్ అందించే అవకాశముంటుందని వెల్లడి

హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ భద్రత పెంపునకు కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సఖుతో సిమ్లాలో సమావేశమైన ఆయన, విద్యుత్ ఒప్పందంపై చర్చించారు. ఈ సందర్భంగా - మిగతా3లో

పాఠకులకు, శ్రేయోభిలాషులకు, ప్రకటనకర్తలకు ఉగాది శుభాకాంక్షలు



### సెలవు

ఉగాది సందర్భంగా కార్యాలయానికి ఆదివారం సెలవు.
కావున సోమవారం పత్రిక వెలువడదు.
పునర్దర్శనం మంగళవారం.

## భారీ ఎన్‌కౌంటర్..

- 20 మంది మావోయిస్టుల మృతి
- గోగుండ అటవీ ప్రాంతంలో కూంబింగ్
- కాల్పుల్లో మావోయిస్టులకు భారీగా నష్టం
- ఘటనా స్థలం నుంచి ఆయుధాలను, పేలుడు పదార్థాలను స్వాధీనం
- కాల్పుల్లో మావోయిస్టు కమాండర్ డీవీసీఎం జగదీష్ మృతి చెందాడని ప్రచారం



# ఉగాది నుంచి సన్నబియ్యం



- సన్నబియ్యం పంపిణీపై ప్రభుత్వం మరో కీలక నిర్ణయం
- తెల్ల రేషన్ కార్డ్ దారులకు మూడు రంగుల కార్డ్... ఉన్నతులకు గ్రీన్ కార్డ్ అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని
- రాష్ట్రంలో 84శాతం జనాభాకు మేలు చేసే కార్యక్రమం చేపట్టబోతున్నాం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సూర్యాపేట

సన్నబియ్యం పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రేపటి నుంచి ప్రారంభిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. రేపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సహా మొత్తం కేబినెట్, ఎంపీలు హాజరు కాబోతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని చెప్పారు. శనివారం మెల్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల - మిగతా3లో

# 284 మంది భారతీయుల దగ్గరే రూ. 98 లక్షల కోట్లు

**ముంబై :** దేశంలోనే అత్యంత ధనవంతుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ బాస్ ముకేశ్ అంబానీ.. ప్రపంచంలోని టాప్–10 కుబేరుల జాబితాలో ఈసారి స్థానం కోల్పోయారు. ఏడాది వ్యవధిలోనే ఆయన సంపద విలువ 13 శాతం తగ్గి రూ. 8.6 లక్షల కోట్లకు పరిమితమైంది. అయినప్పటికీ.. ఆసియాలో అత్యంత సంపన్నుడిగా తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. మరోవైపు అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ.. ప్రపంచంలోనే గతేడాది అత్యధికంగా సంపద పెంచుకున్న వ్యక్తిగా నిలిచారు. ఆయన సంపద రూ. 1 లక్ష కోట్ల మేర పెరిగి రూ. 8.4 లక్షల కోట్లకు చేరుకుంది. హురూన్ విడుదల చేసిన 2025 గ్లోబల్ రిచ్ లిస్ట్ ఈ వివరాలను వెల్లడించింది. కనీసం రూ. 8500 కోట్ల సంపద (1 బిలియన్ డాలర్) ఉన్న వారితో హురూన్ లిస్ట్ విడుదల చేసింది. భారత జీడీపీ రూ. 350 లక్షల కోట్లలో, కుబేరుల సంపద దాదాపు మూడో వంతు ఉన్నట్లు హురూన్ పేర్కొంది. రిలయన్స్ గ్రూప్‌లోని ఇంధనం, రిటైల్ వ్యాపారాలలో వృద్ధి మందగించడం సహా అమ్మకాలు తగ్గడం, రుణ భారం పెరగడం వంటి కారణాలతో.. ముకేశ్ అంబానీ సంపద 13 శాతం తగ్గింది. 2023 జనవరిలో హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆరోపణలతో అదానీ గ్రూప్ షేర్లు భారీగా పడిపోయాయి. తర్వాత గత ఏడాది కాలంలో వాటి విలువ తిరిగి పెరగడంతో అదానీ సంపద గణనీయంగా పెరిగింది. ఈ క్రమంలోనే 13 శాతం పెరిగింది. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఛైర్‌పర్సన్ రోష్ని నాడార్ (రూ. 3.5 లక్షల కోట్లు) దేశంలోనే అత్యంత సంపన్న మహిళగా నిలిచారు. ఆమెకు తండ్రి శివనాడార్ నుంచి హెచ్‌సీఎల్‌లో 47 శాతం వాటా బదిలీ కావడం ఇందుకు కారణం. ప్రపంచవ్యాప్తంగా చూస్తే.. మహిళా కుబేరుల్లో ఆమె 5వ స్థానంలో నిలిచారు. సగటు సంపదలో భారత్.. చైనాను మించిపోయింది. భారత కుబేరుడి సగటు సంపద రూ. 34,514 కోట్లు కాగా.. చైనాలో ఇది రూ. 29,027 కోట్లుగా ఉంది. ఇది భారత్‌లోని కుబేరుల సంపద పెరుగుతున్నట్టు సూచిస్తోంది. ఇక నగరాల పరంగా చూస్తే.. ముంబైలో కుబేరుల సంఖ్య 90కు చేరింది, గత ఏడాదితో పోల్చితే 11 మంది పెరిగారు. అయితే, ఆసియాలో 'కుబేరుల రాజధాని'



హోదా ముంబై కోల్పోయి, షాంఘై దక్కించుకుంది.

రంగాల పరంగా చూసినట్లయితే.. ఆరోగ్య సంరక్షణ రంగంలో 53 మంది కుబేరులు ఉన్నారు. 35 మంది కన్జ్యూమర్ గూడ్స్, 32 మంది ఇండస్ట్రియల్ ప్రొడక్ట్స్ రంగానికి చెందిన వారు.

భారత కుబేరుల సగటు వయస్సు 68 ఏళ్లుగా ఉంది. అంతర్జాతీయ కుబేరుల సగటు వయసు కంటే ఇది 2 సంవత్సరాలు ఎక్కువ. 34 ఏళ్ల శశాంక్ కుమార్, హర్షిల్ మాథుర్ పిన్న వయస్కులైన కుబేరులుగా నిలిచారు. ప్రపంచ కుబేరుల జాబితాలో టెస్లా, స్పేస్ ఎక్స్, ఎక్స్ (ట్విట్టర్) సంస్థల అధినేత ఎలాన్ మస్క్ అగ్రస్థానంలో నిలిచారు. మస్క్ సంపద 82 శాతం (182 బిలియన్ డాలర్లు) పెరిగి 420 బిలియన్ డాలర్లకు చేరుకుంది. 2025 హురూన్ రిచ్ లిస్టులో తెలుగు వ్యాపారవేత్తలు వారి కుటుంబాల గురించి తెలుసుకుందాం. దివీస్ లేబోరేటరీస్.. దివి మురళి 260వ ర్యాంకులో నిలిచారు. సంపద 10 బిలియన్ డాలర్లుగా ఉంది. ఎంఈఐఎల్‌కు చెందిన పి. పిచ్చిరెడ్డి సంపద 5.8 బిలియన్ డాలర్లుగా ఉంది. 600 వ ర్యాంకులో నిలిచారు. ఓఇఎఐ కే చెందిన పి.వి. కృష్ణారెడ్డి సంపద 5.6 బిలియన్ డాలర్లుగా ఉంది. అపోలో హాస్పిటల్స్ ప్రతాప్ సి.రెడ్డి సంపద 3.3 బి.డాలర్లు. మరో 14 మంది కూడా ఒక బిలియన్ డాలర్లకుపైగా సంపద కలిగి ఉన్నారు.

## ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అనుమతించొద్దు..



**న్యూఢిల్లీ:** సముద్ర గర్భం నుంచి ఖనిజాలను వెలికితీసే 'ఆఫ్‌షోర్ మైనింగ్'ను వ్యతిరేకిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. కేరళ, గుజరాత్, అండమాన్ అండ్ నికోబార్ ఐలాండ్స్ తీరప్రాంతాల వెంబడి ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అనుమతించాలన్న కేంద్ర నిర్ణయాన్ని రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారు. పర్యావరణపరంగా ఎదురయ్యే పరిణామాలను పరిగణనలోకి తీసుకోకుండా, కోస్తాతీర కమ్యూనిటీల తీవ్ర నిరసలను పట్టించుకోకుండా ఆఫ్‌షోర్ మైనింగ్‌ను టెంటర్లు పిలవడం సరికాదని రాహుల్ గాంధీ తన లేఖలో పేర్కొన్నారు. ఆఫ్‌షోర్ మైనింగ్‌తో తాము జీవనోపాధి కోల్పోతామంటూ లక్షలాది మంది లక్షలాది మంది మత్స్యకారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వ తీసుకున్న నిర్ణయాన్ని పునరాలోచించాలని, ఆఫ్‌షోర్ మైనింగ్ బ్లాక్‌లకు టెంటర్లను తక్షణమే రద్దు చేయాలని రాహుల్ విజ్ఞప్తి చేశారు. ఆఫ్‌షోర్ మైనింగ్‌తో తీరప్రాంత ఎకోసిస్టమ్ దెబ్బతినడంతో పాటు తమ జీవనోపాధికి గండిపడుతుందంటూ కోస్తాతీరంపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్న వివిధ వృత్తుల వారు నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రధానికి రాహుల్ గాంధీ లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## రైల్వే టికెట్ కౌంటర్‌లో కొన్నా.. ఆన్‌లైన్‌లో క్యాన్సిల్ చేసుకోవచ్చు




రైల్వే టికెట్లను.. రైల్వే కౌంటర్లలో కొనుగోలు చేస్తే ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ ద్వారా లేదా 139కి కాల్ చేసి రద్దు చేసుకోవచ్చు. అయితే టికెట్స్ క్యాన్సిల్ చేసుకున్న తరువాత రీఫండ్ కోసం రిజర్వేషన్ కేంద్రానికి వెళ్లాలని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. ఈ కొత్త చొరవ వల్ల ప్రయాణికులు తమ టిక్కెట్లను రద్దు చేసుకోవడానికి ప్రత్యేకించి స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. ఇది లక్షలాది మంది రైలు ప్రయాణికుల సమయాన్ని ఆదా చేస్తుందని అన్నారు. ఈ–టిక్కెట్లకు బదులుగా కౌంటర్ల నుంచి వెయిటింగ్ టిక్కెట్లు కొనుగోలు చేసిన ప్రయాణీకులు రైలు బయలుదేరే ముందు స్టేషన్‌కు వెళ్లి టిక్కెట్లను రద్దు చేసుకోవాలా?.. అని బీజేపీ ఎంపీ మేధా విశ్రామ్ కులకర్ణి అడిగిన ప్రశ్నకు అశ్విని వైష్ణవ్ పై విధంగా సమాధానం ఇచ్చారు. గతంలో ప్రయాణికులు టిక్కెట్లను రద్దు చేసుకోవడానికి, డబ్బు వాపసు తీసుకోవడానికి రైల్వే కౌంటర్లకు తిరిగి వెళ్లాల్సి వచ్చేది. దీనికోసం ప్రయాణికులు సమయాన్ని వృధా చేయాల్సి వచ్చేది. కొత్త ఆన్‌లైన్ టిక్కెట్ రద్దు వ్యవస్థ భారతీయ రైల్వే వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా టిక్కెట్లను రద్దు చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఈ ప్రక్రియను చాలా సౌకర్యవంతంగా ఉంటుంది.

# అవినీతి ఆరోపణల కేసు.. 16 ఏళ్ల నిరీక్షణ..
# నిర్దోషిగా హైకోర్టు మాజీ జడ్జి

**చండీగఢ్:** అదొక పదహారేళ్ల క్రితం కేసు.. అందులోనూ హైప్రొఫైల్ కేసు. ఒక జస్టిస్ తనను తాను నిర్దోషిగా నిరూపించుకోవడానికి సుదీర్ఘకాలం వేచి చూసిన కేసు. హర్యానా జడ్జిగా పని చేసిన జస్టిస్ నిర్మలా యాదవ్.. భారీగా అక్రమాలకు పాల్పడ్డారనే కేసు. అయితే ఆ కేసు సుదీర్ఘంగా విచారణ చేసింది సీబీఐ. చివరకు ఆ కేసులో నిర్మలా యాదవ్ ఎటువంటి తప్పుచేయలేదని తేలడంతో ఆమెకు బిగ్ రిలీఫ్ లభించింది. తాజాగా సీబీఐ కోర్టు.. ఆమెను నిర్దోషిగా తేల్చి తీర్పును వెలువరించింది. 2008 జరిగిన ఈ కేసులో తీర్పు తనకు అనుకూలంగా రావడంతో జస్టిస్ నిర్మలా యాదవ్ సంతోషం వ్యక్తం చేశారు. విచారణలో భాగంగా ఈరోజు(శనివారం) సీబీఐ కోర్టుకు హాజరైన ఆమె.. తీర్పు తర్వాత మాట్లాడారు. తనకు న్యాయ వ్యవస్థ మీద నమ్మకం ఉందని, అందుకే ఇంతకాలం ఓపిక పట్టిన దానికి ప్రతిఫలం లభించిందన్నారు.

**ఒక జడ్జికి ఇవ్వబోయి.. మరొక జడ్జికి క్యాష్ డెలివరీ**

ఆ ఇదర్దు జడ్జి పేర్లు ఇంచుమించు ఒకే మాదిరి ఉంటాయి. ఒకరు నిర్మలా యాదవ్ అయితే మరొకకే నిర్మలాజిత్ కౌర్.



అయితే హర్యానా మాజీ అదనపు అడ్వకేట్ జనరల్ సంజీవ్ బన్సాల్ క్లర్క్.. ఓ రూ. 15 లక్షల నగదును ప్యాక్ చేసుకుని నిర్మలా యాదవ్ ఇంటికి వెళ్లినట్లు విచారణలో తేలింది. తాను ఇవ్వాల్సింది జస్టిస్ నిర్మలాజిత్ కౌర్ కని కాకపోతే పొరపాటున జస్టిస్ నిర్మలా యాదవ్ ఇంటికి వెళ్లినట్లు తెలిపాడు ఆ ప్యాక్ తీసుకెళ్లిన అప్పటి క్లర్క్.

**రోజుల వ్యవధిలో ఆమెపై రెండు ఎఫ్ఐఆర్‌లు**

ఈ కేసుకు సంబంధించి 2008, ఆగస్టు 16వ తేదీన ఒక ఎఫ్ఐఆర్ నమోదు చేయగా, ఆ తర్వాత మళ్లీ ఓ కీలక మలుపు తీసుకుంది. అప్పటి యూనియన్ టెర్రిటరీ జనరల్ ఎస్ఎఫ్ రోడ్రిగ్స్ ఆదేశాలతో ఆ కేసును సీబీఐకి బదిలీ చేశారు. దాంతో 12 రోజుల వ్యవధిలో సీబీఐ మరొక ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.

**2009 జనవరిలో సీబీఐ విచారణ ప్రారంభం**

జస్టిస్ నిర్మలా యాదవ్ పై వచ్చిన అవినీతి ఆరోపణల్లో దర్యాప్తు చేపట్టేందుకు తమకు అనుమతి కావాలంటూ పంజాబ్, హర్యానా హైకోర్టుకు విజ?ప్తి చేసింది సీబీఐ. దీనికి అనుమతి లభించడంతో జస్టిస్ నిర్మలా యాదవ్ పై విచారణ చేపట్టింది సీబీఐ. 2011లో ఆమెపై చార్జిషీట్ నమోదు చేసింది సీబీఐ. దీనిలో భాగంగా మొత్తం 84 మంది సాక్షులను పేర్లను నమోదు చేసింది. ఇందులో 69 మందిని విచారించిన సీబీఐ.. ఈ ఏడాది ఫిబ్రవరిలో 10 మంది సాక్షులను తిరిగి విచారించడానికి హైకోర్టు అనుమతి ఇచ్చింది. ఈ క్రమంలోనే 10 మంది కీలక సాక్షులను మళ్లీ విచారించారు. చివరకు ఆ రూ. 15 లక్షల కేసులో జస్టిల్ నిర్మలా యాదవ్ పాత్ర ఏమీ లేదని తేలడంతో ఆమె నిర్దోషిగా నిరూపితమయ్యారు.

## భారీ ఎన్‌కౌంటర్..



**రాయ్‌గఢ్:** మరో భారీ ఎన్‌కౌంటర్‌తో ఛత్తీస్‌గఢ్ ఉలిక్కిపడింది. సుక్మా జిల్లాలో ఈ ఉదయం ఎదురు కాల్పులు చోటు చేసుకోగా.. ఇప్పటిదాకా 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని పోలీసులు చెబుతున్నారు. సుక్మా–దంతేవాడ సరిహద్దులో ఉప్పనల్లి వద్ద గోగుండ అటవీ ప్రాంతంలో శనివారం ఉదయం కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతా బలగాలపై మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. ప్రతిగా జరిపిన కాల్పుల్లో మావోయిస్టులకు భారీగా నష్టం వాటిల్లింది. ఘటనా స్థలం నుంచి ఆయుధాలను, పేలుడు పదార్థాలను స్వాధీనపర్చుకున్నారు. ఘనటలో ఇద్దరు జవాన్లకు గాయాలైనట్లు అధికారులు ప్రకటించారు. అయితే కాల్పుల్లో మావోయిస్టు కమాండర్ డీవీసీఎం జగదీష్ మృతి చెందాడని ప్రచారం జరుగుతున్నప్పటికీ.. అధికారికంగా ధృవీకరణ కావాల్సి ఉంది. ప్రస్తుతం అక్కడ ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయి. సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ పర్యవేక్షణలో డీఆర్జీ, సీఆర్పీఎఫ్ జవాన్లు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉంటే.. గత మూడు నెలల్లో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్‌లలో 100 మంది దాకా మావోయిస్టులను భద్రతా బలగాలు మట్టుపెట్టడం గమనార్హం. ఈ ఏడాది జనవరిలో భద్రతా సిబ్బందిని లక్ష్యంగా మావోయిస్టులు జరిపిన దాడుల్లో ఎనిమిది మంది మరణించారు. అదే నెల చివర్లో.. కూంబింగ్ సందర్భంగా జరిగిన ఎదురు కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు మృతి చెందారు.

ఫిబ్రవరిలో బీజాపూర్ జిల్లాలోనే జరిగిన ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు, ఇద్దరు భద్రతా సిబ్బంది మరణించారు.

బీజాపూర్–దంతెవాడ సరిహద్దుల్లోని.. గంగలూరు పరిధి ఆంద్రి దండకారణ్యంలో మార్చి 20వ తేదీన జరిగిన ఎన్‌కౌంటర్‌లో 26 మంది మావోయిస్టులు, ఓ డీఆర్జీ జవాన్ రాజు మరణించారు. అదే రోజున కాంకేర్ జిల్లా(%ఖుఅనెవతీ జుఅషిశీబత్‌వతీ%) ఛోటెబేథియా కోరోస్కోడో గ్రామంలో జరిగిన ఎదురు కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు.

మావోయిస్టు రహిత భారత్ లక్ష్యంగా ఆపరేషన్ కగార్(%రాజూవతీఫ్అశీఅ ఖుస్త్రుతీ%) పేరిట హోం మంత్రి అమిత్ షా పర్యవేక్షణలో ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది. ఇప్పటికే జరిగిన అనేక ఎన్‌కౌంటర్లలో భారీగా మావోయిస్టులు మృతిచెందిన విషయం తెలిసింది. ఈ నేపథ్యంలో.. ఆపరేషన్ కగార్ చర్యను ఖండిస్తూ మావోయిస్టులు స్పందించారు. మావోయిస్టు పశ్చిమ బస్తర్ కమిటి అధికార ప్రతినిధి మోహన్ పేరిట ఓ లేఖ విడుదల చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కగార్ దాడులతో 2025 జనవరి నుంచి ఇప్పటి వరకు మావోయిస్టులు, ఆదివాసీలను కలిపి మొత్తం 78 మందిని హతమార్చారని అందులో పేర్కొన్నారు. జనవరి నుంచి ఇప్పటి వరకు ఏయే ప్రాంతాల్లో, ఎప్పుడు ఎన్‌కౌంటర్లు జరిగాయి.. ఎంతమంది చనిపోయారు.. వారి వివరాలను తెలుపుతూ మావోయిస్టు పశ్చిమ బస్తర్ కమిటి అధికార ప్రతినిధి మోహన్ లేఖను విడుదల చేశారు. పోరాటం విషయంలో రాజీపడబోమని వెల్లడించారు. మావోయిస్టుల ప్రభుత్వ హత్యలను ఖండిస్తూ ఏప్రిల్ 4వ తేదీన బీజాపూర్ బంద్‌కు పిలుపునిస్తున్నట్లు ప్రకటించారు. ఈ లేఖ విడుదలైన మరుసటిరోజే మరో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకోవడం గమనార్హం.

# అదృశ్యమవుతున్న బస్టాప్‌లు

సిలికాన్ సిటీ బెంగళూరులో వింత ఘటన జరిగింది. ఎప్పుడూ జనాలతో రద్దీ ఉండే ఓ బస్టాప్ ఉన్నట్టుండి కనిపించకుండా పోయింది. హఠాత్తుగా ఇలాంటి విచిత్రమైన ఘటన జరగడంతో రోజూ అక్కడొచ్చి బస్సెక్కే ప్రయాణీకులు ఆశ్చర్యపోతున్నారు. రోడ్డుపై బస్టాండ్ కనిపించకుండా పోయిందని తెలిసి నోరెళ్లబెడుతున్నారు. ఇందుకు కారణమేంటో తెలియక భయాందోళనలతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఎందుకంటే కేవలం ఒక్క బస్టాప్ మాత్రమే కాదు. సిటీలో చాలాచోట్ల బస్టాండ్లు ఒకదాని తర్వాత మరొకటి మాయమైపోతున్నాయి మరి.

**బస్టాండ్లనే ఎత్తుకెళ్తున్నారు..**

చాలా ప్రాంతాల్లోలాగే బెంగళూరు కూడా బైక్ దొంగతనాలు, పిక్ పాకెటింగ్, ఇళ్లలో దొంగతనాలు సర్వసాధారణంగా జరుగుతుంటారు. కానీ, ఇప్పుడా జాబితాలోకి బెంగళూరు లోని బస్ స్టాప్ కూడా చేరింది. విచిత్రంగా బస్టాండ్లపై కన్నేసారు బెంగళూరు దొంగలు. కార్పొరేషన్ నిర్మించిన అనేక బస్ షెల్టర్లను ఒకటొకటిగా లేపేస్తున్నారు. నిత్యం జనాలతో నిండి ఉండే ప్రాంతాల్లో ఈ దొంగతనాలు చోటు చేసుకోవడమే అందరినీ దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. ఈ వరస బస్టాప్ దొంగతనాలపై కార్పొరేషన్ చీఫ్ కమిషనర్ తుషార్ గిరినాథ్‌కు, బెంగళూరు నగర పోలీసు కమిషనర్ దయానంద్‌కు ఫిర్యాదు చేశారు. అదృశ్యమైన బస్ షెల్టర్ల విషయమై త్వరగా దర్యాప్తు చేయాలని కోరారు.

**తొలి హైటెక్ బస్ స్టాప్ మాయం..**




విజయనగరంలోని గోవిందరాజనగర్ వార్డులో అనేక బస్ స్టాప్‌లు అదృశ్యమయ్యాయి. లేఅవుట్ లోని 14వ కూడలిలో సర్వజ్ఞ స్కూల్ ముందు ఉండే బస్ షెల్టర్ కూడా మాయమైంది. ఈ బస్ షెల్టర్‌ను ఐదు సంవత్సరాల క్రితం రూ.16 లక్షల రూపాయల ఖర్చు చేసి నిర్మించారు. నగరంలో నిర్మించిన మొట్టమొదటి హైటెక్ బస్ షెల్టర్‌గా కూడా ఇది ప్రసిద్ధి పొందింది. ఈ స్టేషన్ గుండా ప్రతిరోజూ దాదాపు 200 బస్సులు తిరుగుతాయి. ఎప్పుడు ప్రయాణీకులతో రద్దీగా ఈ బస్టాప్ దాదాపు నెల రోజుల క్రితం అకస్మాత్తుగా అదృశ్యమైంది. విలువైన కుర్చీలు, సీలింగ్ ఫ్యాన్, ఇనుప వస్తువులను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. అదేవిధంగా, ఆదిచుంచనగిరి ఆట స్థలం సమీపంలోని మరో రెండు బస్ షెల్టర్లు కూడా కనిపించకుండా పోయాయి. బస్టాండ్లు లేకపోవడంతో ప్రయాణీకులు ఎండకు, వానకు నిలబడుతూ తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.

# రహదారుల అభివృద్ధికి స్పెషల్ ఫోకస్

-మొదటిపేజీ తరువాయి

ఆదేశించారు. ఈ క్రమంలో విశాల ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని సీఎం అన్నారు. అనుసంధాన రహదారుల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న రహదారుల విస్తరణ విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా ఉండాలని, ఈ క్రమంలో అదనపు భూసేకరణకు కొంత అధిక వ్యయమైనా వెనుకాడవద్దని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పురపాలక, పట్టణభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తగా డబుల్ రోడ్డు

తెలంగాణలో రహదారుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పెషల్ ఫోకస్ పెట్టాయి. ఇప్పటికే ఉన్న రహదారులను విస్తరించేందుకు చర్యలు చేపట్టారు. కొత్తగా రోడ్ల నిర్మాణం కూడా చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రాలను కలుపుతూ డబులు రోడ్లు నిర్మిస్తామని రేవంత్ సర్కార్ వెల్లడించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కొత్తగా డబుల్ రోడ్డు నిర్మాణానికి సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే రిక్వెస్ట్‌కు స్పందించిన సీఎం రేవంత్ వెంటనే నిధులు కూడా మంజురూ చేశారు.దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా




కలిశారు. ఈ సందర్భంగా దుబ్బాకలో యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని ఏర్పాటు చేయాలని రిక్వెస్ట్ చేశారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన రేవంత్‌రెడ్డి.. అక్కడ వర్సిటీ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. స్థల పరిశీలనకు దుబ్బాక వెళ్లాలని సీఎంవో అధికారులను ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా హబ్సీపూర్-లచ్చపేట్ మధ్య ఎప్పట్నుంచో డబుల్ రోడ్డు నిర్మించాలనే ప్రతిపాదన ఉంది. దీనిపై కూడా సీఎంతో చర్చించారు. అక్కడ డబుల్ రోడ్డు నిర్మాణం చేపడితే చాలా పల్లెలలకు మెరుగైన రవాణా సౌకర్యం ఏర్పడుతుందని ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి సీఎం దృష్టికి తీసుకొచ్చారు.సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి డబుల్ రోడ్డు మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు రూ.35 కోట్లు నిధులు మంజూరు చేశారు. హామ్ మోడల్‌లో ఆ రోడ్డును అభివృద్ధి చేస్తామని అధికారులు తెలిపారు. తాము అడిగిన వెంటనే స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డికి దుబ్బాక నియోజకవర్గ ప్రజల పక్షాన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.కాగా,గ్రామీణ రోడ్లు, రాష్ట్ర రహదారులను హామ్ విధానంలో నిర్మిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇటీవల అసెంబ్లీ వేదికగా స్పష్టం చేశారు. ఆ రహదారులకు ట్యాక్స్ వసూలు చేయబోమని అన్నారు. కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన 40 శాతం కూడా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. ప్రతి గ్రామం నుంచి మండలానికి మండలం నుంచి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్డు వేయనున్నట్లు చెప్పారు. రహదారుల ద్వారానే అభివృద్ధి జరుగుతుందని.. రోడ్ల విస్తరణపై తమ ప్రభుత్వ స్పెషల్ ఫోకస్ పెట్టిందని వెల్లడించారు.

వారిని పట్టించుకోవద్దు.. సీఎం రేవంత్ హాట్ కామెంట్స్

తెలంగాణను పాలించే శక్తిని కొడంగల్ ప్రజలు తనకు ఇచ్చారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కొందరికి వాళ్ల కుర్చీ పోయిందన్న బాధ ఉండొచ్చు..వాళ్లను పట్టించుకోవద్దని అన్నారు. తానేం చేస్తానో ఏం చేయనో... మీకంటే ఎక్కువగా ఎవరికీ తెలియదని చెప్పారు. ఇవాళ(శనివారం) కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. పలు భివృద్ధి కార్యక్రమాల్లో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ముస్లింలకు ఎక్కువ అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీనే అని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. కొడంగల్‌లో ముస్లింల అభివృద్ధికి.. ఎమ్మెల్యే నిధుల నుంచి 25శాతం మంజూరు చేశామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఒక్క సంతకంతో కొడంగల్‌కు అన్నీ వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొడంగల్‌లో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఒక్క సంతకంతో కొడంగల్‌కు అన్నీ వస్తాయని మీరు వెళ్లి ఎవరినో అడగాల్సిన పని లేదని అన్నారు. చిట్టీ రాసిస్తే చాలు తాను కొడంగల్‌కు వచ్చి అన్నీ సమస్యలు పరిష్కరిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఆశావాహుల ఎదురుచూపు!

-మొదటిపేజీ తరువాయి

భారీగా ప్రక్షాళనకు అడుగులు పడుతున్నాయంట.. 18 మంది సభ్యులు ఉండాల్సిన తెలంగాణ కేబినెట్లో ప్రస్తుతం ఆరు బెర్తులు ఖాళీగా ఉన్నాయి. ఆ ఆరు పదవుల కోసం చాలా మంది నేతలే రేసులో కనిపిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తవుతున్న నేపథ్యంలో ఎప్పుడెప్పుడు మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని ఆశావాహులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నాయి.గత కొంత కాలంగా కేబినెట్ విస్తరణ అంశంపై కాంగ్రెస్ అధిష్ఠానం పలు దఫాలుగా చర్చలు జరుపుతూనే ఉంది. కొత్తగా వచ్చిన తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జ్ మీనాక్షీ నటరాజన్ కూడా రాష్ట్రంలోని కీలక నేతలతో వ్యక్తిగతంగా భేటీ అవుతూ.. పరిస్థితులపై ఆరా తీస్తున్నారంట. దీంతో.. మంత్రివర్గ విస్తరణ విషయంలో అధిష్ఠానం ఓ నిర్ణయానికి వచ్చిందని చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఖాళీగా ఉన్న కేబినెట్ బెర్తులు ఎవరెవరికి కేటాయించాలన్న దానిపై హైకమాండ్ ఓ నిర్ణయానికి వచ్చిందంటున్నారు.ఖాళీగా ఉన్న స్థానాలను భర్తీ చేయడంతో పాటు ఇప్పుడున్న మంత్రుల శాఖలను కూడా మార్చే దిశగా కసరత్తు జరుగుతున్నట్లు చెప్తున్నారు. పనితీరు ఆధారంగా కాంగ్రెస్ హైకమాండ్ మంత్రుల శాఖల మార్పులు చేర్పులు చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. తనకు ఇచ్చిన శాఖలపై సీనియర్ నాయకుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి అసంతృప్తితో ఉన్నారన్న ప్రచారం చాలాకాలంగా కాంగ్రెస్ వర్గాల్లో వినిపిస్తోంది. ఉత్తమ్ దగ్గరున్న పౌరసరఫరాలు, ఇరిగేషన్ శాఖలు వేరొకరికి ఇచ్చి.. వేరే కీలక శాఖలను ఆయనకు ఇచ్చే దిశగా చర్చలు జరుగుతున్నాయంట.అటు మరో సీనియర్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా తన శాఖ పట్ల అసంతృప్తిగా ఉన్నారంట. కోమటిరెడ్డి తన సీనియార్టీతో పనులు పరుగులు పెట్టించాలని చూస్తున్నా ఆయన నిర్వహిస్తున్న ఆర్ అండ్ బి శాఖలో అధికారులు సహకరించడం లేదన్న అభిప్రాయంలో ఉన్నారంట. అందుకే ఆయన కూడా తన శాఖను మార్చమని కోరుతున్నారన్న టాక్ వినిపిస్తుంది.మరోవైపు తెలంగాణలో ఎక్సైజ్ శాఖ పనితీరుపైనా ప్రభుత్వ, పార్టీ పెద్దలు అసంతృప్తితో ఉన్నారంటున్నారు.. ఆ శాఖను చూస్తున్న జూపల్లి కృష్ణారావు దగ్గరున్న ఎక్సైజ్ శాఖను మరొకరికి ఇచ్చే ఛాన్స్ ఉందంటున్నారు. అలాగే ఇప్పుడు మంత్రుల దగ్గర అదనంగా ఉన్న శాఖలను కొత్త మంత్రులకు ఇవ్వడానికి ప్లాన్ చేస్తున్నారంట. ప్రస్తుతానికి కేబినెట్‌లోకి నలుగురినే తీసుకోవచ్చంటున్నాయి ఏఐసీసీ వర్గాలు.ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డి దగ్గరున్న హోంమంత్రి పదవి సుదర్శన్‌రెడ్డికి దక్కొచ్చంటూ ఢిల్లీ నుంచి లీక్‌లు వస్తున్నాయి. పార్టీలో సీనియర్ కావడం, వివాదరహితుడిగాఉన్న పేరు, గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం ఉండడంతో హైకమాండ్ ఆయన వైపు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. మరి మంత్రి వర్గ విస్తరణపై ఎప్పుడు క్లారిటీ వస్తుందో?? శాఖల మార్పులు చేర్పులు ఎలా జరుగుతాయో కాని.. ఈ విస్తరణ తర్వాత కూడా రెండు కేబినెట్ పోస్టులను ఖాళీగా ఉంచే ఛాన్స్ ఉందంటున్నారు.

# భారీగా పెరుగుతున్న ఇళ్ల అద్దెలు

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో ఇటీవలి కాలంలో ఇళ్ల ధరలు అద్దెలను మించి పెరిగాయని నివేదికలు చెబుతున్నాయి. 2025 మార్చి నాటికి, నగరంలోని స్థిరాస్తి మార్కెట్ గణనీయమైన వృద్ధిని సాధిస్తోంది.హైదరాబాద్.. తెలంగాణ రాజధాని. విశ్వనగరంగా గుర్తింపు పొందింది. పదేళ్లలో గణనీయమైన అభివృద్ధి సాధించడంతో ఇక్కడికి కంపెనీలు క్యూ కడుతున్నాయి. దీంతో తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఉద్యోగులు హైదరాబాద్‌లో స్థిరపుతున్నారు. కొందరు అద్దెకు ఉంటుండగా, కొందరు ఇళు ల కొనుగోలు చేస్తున్నారు.హైదరాబాద్‌లో ఇటీవలి కాలంలో ఇళ్ల ధరలు అద్దెలను మించి పెరిగాయని నివేదికలు చెబుతున్నాయి. 2025 మార్చి నాటికి, నగరంలోని స్థిరాస్తి మార్కెట్ గణనీయమైన వృద్ధిని సాధిస్తోంది, ముఖ్యంగా ఐటీ కారిడార్‌లు మరియు ఉన్నత స్థాయి రెసిడెన్షియల్ ప్రాంతాలైన గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్, హైటెక్ సిటీ వంటి ప్రాంతాల్లో ఈ ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది. సాధారణంగా, హైదరాబాద్‌లో గత కొన్ని సంవత్సరాలుగా ఇళ్ల ధరలు స్థిరంగా పెరుగుతున్నాయి. 2024లో ఒక స్క్వేర్ ఫీట్ ధర సగటున రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు ఉండగా, 2025 నాటికి ఇది కొన్ని ప్రాంతాల్లో రూ.11 వేల నుంచి రూ.12,500 దాటింది. దీనికి ప్రధాన కారణాలు ఐటీ రంగ విస్తరణ, మెరుగైన మౌలిక సదుపాయాలు, నగరంలోకి వలస వచ్చే జనాభా పెరుగుదల.అద్దెల విషయానికొస్తే, హైదరాబాద్‌లో అద్దె ధరలు కూడా పెరిగినప్పటికీ, ఇళ్ల ధరలతో పోలిస్తే అవి నిష్పత్తిలో తక్కువ వేగంతో పెరుగుతున్నాయి. గచ్చిబౌలిలో 2 ఃఊఐ అపార్ట్‌మెంట్ అద్దె సగటున రూ.25 వేల నుంచి రూ.35 వేల వరకు ఉంటే, అదే ప్రాంతంలో ఇంటి కొనుగోలు ధర రూ.80 లక్షల నుంచి రూ.1.2 కోట్ల వరకు ఉంటోంది. దీని ఫలితంగా, రెంటల్(అద్దె ద్వారా వచ్చే ఆదాయం శాతం) సగటున 4?5% వద్ద ఉంటోంది, ఇది ఇళ్ల ధరల పెరుగుదలతో సమానంగా లేదు.ఈ పరిస్థితి కొనుగోలుదారులకు ఒక సవాలుగా మారుతోంది, ఎందుకంటే అద్దెకు ఇళ్లు తీసుకోవడం కంటే కొనడం ఖరీదైన ఎంపికగా మారింది. అయితే, ఈ ధరల పెరుగుదల నగర ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని, రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులకు ఇది ఇప్పటికీ ఆకర్షణీయమైన



ప్రాంతంగా ఉందని సూచిస్తోంది.

అద్దెలు ఇలా..

హైదరాబాద్‌లో ఇళ్ల ధరలు నగరంలోని ప్రాంతం, సౌకర్యాలు, రియల్ ఎస్టేట్ డిమాండ్ ఆధారంగా మారుతూ ఉంటాయి. 2025 మార్చి నాటికి, నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఇళ్ల ధరల వివరాలు ఇలా ఉన్నాయి.

1. హైటెక్ సిటీ, గచ్చిబౌలి, మాదాపూర్ (ఐటీ హబ్ ప్రాంతాలు):

స్క్వేర్ ఫీట్ ధర: రూ.8 వేలు ? రూ. 12,500

2 ఃఊఐ అపార్ట్‌మెంట్ ధర: రూ.75 లక్షలు ? రూ. 1.2 కోట్లు

3 ఃఊఐ అపార్ట్‌మెంట్ ధర: రూ. 1.2 కోట్లు ? రూ. 2 కోట్లు

విల్లాలు (గేటెడ్ కమ్యూనిటీ): రూ. 2.5 కోట్లు ?రూ. 5 కోట్లు

కారణం: ఐటీ కంపెనీల సామీప్యత, మెరుగైన మౌలిక సదుపాయాలు, మెట్రో కనెక్టివిటీ.

2. కొండాపూర్, కూకట్‌పల్లి (ఉప?ప్రాంతాలు):

స్క్వేర్ ఫీట్ ధర: రూ. 6 వేలు ? రూ. 9 వేలు.

2 ఃఊఐ అపార్ట్‌మెంట్ ధర: రూ.60 లక్షలు ? రూ.90 లక్షలు

3 ఃఊఐ అపార్ట్‌మెంట్ ధర: రూ. 90 లక్షలు ?రూ. 1.5 కోట్లు

కారణం: ఐటీ హబ్‌కు దగ్గరగా ఉండటం, సాపేక్షంగా సరసమైన ధరలు.

3. బంజారా హిల్స్, జూబ్లీ హిల్స్ (ప్రీమియం ప్రాంతాలు):

స్క్వేర్ ఫీట్ ధర: రూ. 12 వేలు ? రూ. 20 వేలు

2 ఃఊఐ అపార్ట్‌మెంట్ ధర: రూ. 1.5 కోట్లు ? రూ. 2 కోట్లు

3 ఃఊఐ అపార్ట్‌మెంట్ ధర: రూ.2 కోట్లు ? రూ. 3.5 కోట్లు

విల్లాలు/ఇండిపెండెంట్ హౌస్: రూ.5 కోట్లు ? రూ. 15 కోట్లు

కారణం: లగ్జరీ జీవనశైలి, సెలబ్రిటీలు మరియు వ్యాపారవేత్తల నివాసం.

4. ఉప్పల్, ఔఆ నగర్, దిల్‌సుఖ్‌నగర్ (తూర్పు మరియు దక్షిణ హైదరాబాద్):

స్క్వేర్ ఫీట్ ధర: రూ.4,500 ? రూ.7 వేలు

2 ఃఊఐ అపార్ట్‌మెంట్ ధర: రూ.45 లక్షలు ? రూ.70 లక్షలు

3 ఃఊఐ అపార్ట్‌మెంట్ ధర: రూ.70 లక్షలు ? రూ.1 కోటి

కారణం: సాధారణ మధ్యతరగతి కుటుంబాలకు అనుకూలం, మెట్రో విస్తరణ.

5. నాంపల్లి, అమీర్‌పేట్ (కేంద్ర హైదరాబాద్):

స్క్వేర్ ఫీట్ ధర: రూ.5 వేలు?రూ.8 వేలు

2 ఃఊఐ అపార్ట్‌మెంట్ ధర: రూ.50 లక్షలు ? రూ.80 లక్షలు

3 ఃఊఐ అపార్ట్‌మెంట్ ధర: రూ.80 లక్షలు ? రూ.1.3 కోట్లు

కారణం: వాణిజ్య కేంద్రాలు, రవాణా సౌలభ్యం.

## ఉగాది నుంచి సన్నబియ్యం

-మొదటిపేజీ తరువాయి

సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెల్ల రేషన్ కార్డ్ దారులకు మూడు రంగుల కార్డ్... ఉన్నతులకు గ్రీన్ కార్డ్ అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. రాష్ట్రంలో 84శాతం జనాభాకు మేలు చేసే కార్యక్రమం చేపట్టబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

**సాగులో ఉన్న ప్రతి ఎకరాకు రైతు భరోసా: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

ఖమ్మం: ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సన్నబియ్యం పంపిణీ చేపట్టిన సీఎం రేవంత్‌రెడ్డికు ధన్యవాదాలు తెలిపారు. సాగులో ఉన్న ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తామని స్పష్టం చేశారు. నిర్లక్ష్యానికి గురైన సీతారామ ప్రాజెక్ట్ రైతాంగానికి సాగునీరు ఇచ్చేలా సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. సాగర్ ఆయకట్టు స్థిరీకరణకు రాజీవ్ కెనాల్‌కు అడగ్గానే నిధులు మంజూరు చేశారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. భద్రాద్రి రామాలయం విస్తరణ పనులకు రూ.34 కోట్లు మంజూరు చేశారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. మైన్స్ ఇంజినీరింగ్ కాలేజ్‌ను ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా అప్‌గ్రేడ్ చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డికు ప్రతిపాదన చేశామని గుర్తుచేశారు. రెండు, మూడు రోజుల్లో యూనివర్సిటీ జీవో వస్తుందని స్పష్టం చేశారు. కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు కేంద్రంతో సంప్రదింపులు జరిపామని అన్నారు. ఉగాది పర్వదినాన వేంసూరు మండలం కల్లూరు గూడెంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ శంకుస్థాపన చేస్తున్నామని తెలిపారు. ఆయిల్ పామ్ హబ్‌గా తెలంగాణ మారనుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## హిమాచల్‌తో విద్యుత్ ఒప్పందం

-మొదటిపేజీ తరువాయి

మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, తెలంగాణలో విద్యుత్ డిమాండ్ వేగంగా పెరుగుతోన్న నేపథ్యంలో 'తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ-2025' ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో ఒప్పందం కుదుర్చుకోవడం గొప్ప ముందడుగని అన్నారు. హిమాచల్ ప్రదేశ్ భాగస్వామ్యంతో ఆర్థికంగా లాభదాయకమైన, స్వచ్ఛమైన విద్యుత్‌ను పొందేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. థర్మల్ విద్యుత్‌తో పోలిస్తే జల విద్యుత్ ఉత్పత్తి వ్యయం తక్కువగా ఉంటుందని, థర్మల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు ఏటా పెరుగుతుండగా, జల విద్యుత్ ఉత్పత్తి వ్యయం క్రమంగా తగ్గుతోందని ఆయన తెలిపారు. హిమాచల్ ప్రదేశ్‌లో జీవనదులు అధికంగా ఉండటం వల్ల ఏడాదిలో 9 నుంచి 10 నెలల పాటు నిరంతరాయంగా జల విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు, పర్యావరణ హితమైన విద్యుత్‌ను అందించేందుకు వీలు కలుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## మారనున్న బెల్లంపల్లి

**అదిలాబాద్ :** ఎట్టకేలకు బెల్లంపల్లి కార్మిక క్షేత్రానికి మహర్దశ ఆవరించింది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాలకు ప్రకటించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఆశ్రమ పాఠశాల మంజూరులో బెల్లంపల్లికి చోటు కల్పి ంచారు. దీంతో ఈ ప్రాంత వాసుల్లో సంతో షం వెల్లివెరుస్తోంది. పారిశ్రామిక ప్రాంతం గా పేరుగాంచి భూగర్భ గనుల వెనుకడుగుతో బెల్లంపల్లి ఉనికినీ కోల్పోతుంది. ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరుతో బెల్లంపల్లికి పూర్వ వైభవం రానుంది. నూతనంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరులో బెల్లంపల్లి, చెన్నూరు, మంచిర్యాల నియోజక వర్గాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింది. రూ. 200 కోట్లతో ఒక్కో పాఠశాల 25 ఎకరాల విస్తీర్ణంలో అత్యున్నతమైన ప్రమాణాలతో భవనాలు ఏర్పాటు చేయనున్నారు.నూతనంగా ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఆశ్రమ పాఠశాల విద్యా బోధన లభిస్తుంది. భవిష్యత్తులో కేజీ నుంచి పీజీ వరకు ఈ ప్రాంతం పిల్లలకు అత్యున్నతమైన విద్య అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరులో ప్రత్యేక చొర వను కనపరిచినట్లు తెలుస్తుంది. సీఎం రేవం త్‌రెడ్డిని ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు విషయంలో తగిన శ్రద్ధ వహించి అనుకున్న లక్ష్యాన్ని సాధించారు. బెల్లంపల్లిలో పాలిటెక్నిక్ కళాశాల మాత్రమే ఉన్నత విద్యా అవ కాశాలకు ఏకైక మార్గంగా ఉంది. ఎంతోకాలంగా ఈ ప్రాంత ప్రజలు తమ పిల్లల ఉన్న త విద్య కోసం సుదూర ప్రాంతాలకు పంపిస్తున్నారు.లక్షల రూపాయలను కార్పొరేటు కళాశాలలకు ఫీజులు రూపంలో చెల్లిస్తూ పిల్లల భవిష్యత్తు కోసం అష్టకష్టాలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కొత్తగా మంజూరైన ఇంటిగ్రేటెడ్ పాఠశాలతో ఈ ప్రాంత విద్యార్థులు అందిపుచ్చుకోనున్నారు. ఇప్పటి వర కు బెల్లంపల్లి ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించిన ఏ ఎమ్మెల్యే, ప్రభుత్వాన్ని ఒప్పిం చి ఉన్నత విద్య కళాశాలను సాధించిన ఘనత లేదు.బెల్లంపల్లిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను సాధించి ఎమ్మెల్యే గడ్డం వినోద్ రికా ర్డును సొంతం చేసుకున్నారు. ఇదే కాకుండా బెల్లంపల్లిలో ఇంజనీరింగ్ కళాశాల కూడా తీసుకువచ్చేందుకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ ముమ్మరంగా ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఇంజనీరింగ్ కళాశాల ఒకటి అనే విషయం తెలిసిందే. ఇది ఇలా ఉంటే అత్యున్నతమైన విద్య ప్రమాణాలు గల స్కూల్‌ను సాధించడంతో ఈ ప్రాంత ప్రజలు ఆనంద డోలికల్లో మునిగిపోతున్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరుతో బెల్లంపల్లి జాతీయస్థాయిలో విద్య ప్రమాణాల సరసాన నిలువనుంది. ఏది ఏమైనా ఈ ప్రాంత ప్రజల ఊహకందని అత్యున్నతమైన విద్య ప్రమాణాలు గల యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కల నెరవేరినట్టయింది. ఈ మేరకు అధికారగ ణం స్కూల్ నిర్మాణం కోసం 25 ఎకరాల స్థల సేకరణలో ఉన్నారు. స్థలం గుర్తింపు ప్రతిపాదనలు అధికారులు సిద్ధం చేశారని సమాచారం. ఆమోదయోగ్యమైతే త్వరలోనే ఇంటిగ్రేటెడ్ ఆశ్రమ స్కూల్ ఏర్పాటులో తొలి ఘట్టం సుఖాంతమైనట్టే.

## ఈ సారైనా... హైదరాబాద్ కు చోటిస్తారా...

## ఆరు పోస్టులకు 12 మంది పోటీ

**హైదరాబాద్ :** రాష్ట్రంలో క్యాబినేట్ విస్తరణ కాకరేపుతున్నది. మంత్రివర్గ విస్తరణపై కసరత్తు పూర్తిచేసిన పార్టీ అధిష్ఠానం.. ఏ క్షణమైనా కొత్త అమాత్యుల జాబితాను విడుదలచేయబోతున్నట్లు అధి కార కాంగ్రెస్ పార్టీలో జోరుగా చర్చ జరుగుతున్నది. దీంతో ఆశావాహుల్లో ఉత్కంఠ రేపుతున్నది.తమ సామాజికవర్గాలకు మంత్రి పదవి కావాలంటూ పలువురు ఎమ్మెల్యేల డిమాండ్లు తెరపైకి రావడం హస్తం పార్టీలో చర్చనీ యాంశంగా మారింది. అయితే సీఎం రేవంత్‌రెడ్డి టీమ్‌లో ఆరు బెర్తులే ఖాళీగా ఉన్నాయి.. ఆశావాహులు మాత్రం డజన్ మందికి పైగా ఉన్నా రు. క్యాబినెట్ కూర్పు విషయంలో ఇప్పటికే జిల్లా సమీకరణాలు, సామాజిక అంశాలను పరిగణనలోకి తీసుకు ని ఓ అంచనాకు వచ్చినా, పార్టీ అధిష్ఠానానికి ఇప్పుడు పరిస్థితి జఠిలంగా మారిందనే టాక్ వినిపిస్తోంది.తెలంగాణలో 32 లక్షలకు పైగా జనాభా ఉన్న మాదిగ సామాజికవర్గానికి మంత్రివర్గంలో చోటు కల్పించాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. ఎంపీ, ఎమ్మెల్సీ సీట్లలో అన్యాయం జరిగిందని, మంత్రి వర్గ విస్తరణలోనైనా న్యాయం చేయాలని మాదిగ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు పార్టీ పెద్దలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదే అంశంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మందుల సామేల్, కవ్వంపల్లి సత్యనారాయణ, కాలే యాదయ్య, తోట లక్ష్మీకాంతరావు లేఖలు రాశారు.ఆ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఎస్సీలోని మాల సామాజికవర్గం నుంచి డిప్యూటీ సీఎంగా భట్టి విక్రమార్క, స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌కుమార్‌కు పార్టీ అవకాశం కల్పించిన విషయాన్ని మాదిగ సామాజికవర్గం ఎమ్మెల్యేలు గుర్తుచేస్తున్నారు. త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మాల సామాజికవర్గానికి కాకుండా మాదిగలకు ఇవ్వాలని కోరుతున్నారు. అందుకు ఢిల్లీకి వెళ్లి పార్టీ పెద్దలను స్వయంగా కలిసి విన్నవించాలనే ఆలోచనతో ఉన్నారు.బీసీలకు రెండు ఇవ్వాలనే డిమాండ్ వినిపిస్తోంది. మున్నూరు కాపు, గొల్ల, కుర్మ సామాజికవర్గాలకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్‌కు బెర్తు ఖాయమని ప్రచారం ఉన్న విషయం తెలిసిందే. అయితే ఒక్క శ్రీహరితోనే సరిపెడుతారా? లేక బీసీల్లో మరొకరికి అవకాశం కల్పిస్తారా? అనేది ప్రశ్నగా మారింది.

# మావోయిస్టులతో చర్చలే పరిష్కారం!



ఒక హక్కును మనం కోరుకోవాలంటే దానికి చట్టంలోనైనా సంప్రదాయంలోనైనా గుర్తింపు ఉండాలి. రెండింటిలోను లేని హక్కు మనకు కావాలంటే రెండింటినీ గుర్తించని వారి అండ కావాలి. (ఆ హక్కు ఇప్పటికున్న చట్టాన్నీ, సంప్రదాయాన్నీ దాటిపోయేది కావచ్చు. లేదా ఏ చట్టమూ ఏ సంప్రదాయమూ ఒప్పుకోజాలనిది కావచ్చు.) అంటారు మానవ హక్కుల నేత డాక్టర్ కే. బాలగోపాల్. ఇది మావోయిస్టులు, పాలకులు ఇరువర్గాలు పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశం. పౌర సమాజం సైతం ఆలోచించాల్సిన అంశం. ఇప్పుడు డాక్టర్ కే. బాలగోపాల్ విశ్లేషణ మరింత చర్చ జరుగాల్సిన సందర్భమిది. ఎందుకంటే క్రమంగా మావోయిస్టుల భావజాలానికి బహిరంగంగా ప్రజలు అండగా నిలిచే పరిస్థితి లేదు. మావోయిస్టులు కోరుకునే వ్యవస్థను ప్రజలు తమ హక్కుగా భావించే పరిస్థితి కూడా లేదు. ఇదే పాలకులకు వరంగా మారి చట్టంలోనూ సంప్రదాయంలోనూ లేని కొత్త హక్కు అన్నట్లుగా ఆపరేషన్ కగార్ పేరుతో ఈ దేశపౌరులపైనే ( మావోయిస్టులు కూడా మనుషులే, ఈదేశ పౌరులే అనే భావంతో చెప్తున్న మాట ఇది ) ఈ దేశ సైన్యంతో యుద్ధం చేయిస్తున్నారు. మరోవైపు తమ భావజాలాన్ని ప్రశ్నించినా లేదా ఏమాత్రం అభ్యుదయంగా ఆలోచించినా వారిని ప్రమాదకరంగా భావించి మేధావులు, జర్నలిస్టులు, రచయితలు, ప్రజాస్వామికవాదులు అనేక మందిపై, ఖ్యూఖ్యా ఉపా, దేశద్రోహం చట్టం క్రింద అర్బన్ నక్సలైట్ల పేరుతో జైలుపాలు చేశారు. చేస్తూనే ఉన్నారు. ఇప్పటికీ వారంతా హక్కుల నేపథ్యం, కేవలం ప్రగతిశీల భావాలు కలిగి ఉన్న నేరానికి ఏళ్ళ తరబడి విచారణ ఖైదీలుగా జైళ్ళలో మగ్గుతుండగా, మరి కొందరు కోర్టుల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి ఉంది. పాలకులు తమకు వ్యతిరేక భావజాలాన్ని గానీ, తనకు వ్యతిరేక పక్షాలను గానీ సహించలేకపోతుందనే ఆరోపణల్లో నిజం లేకపోలేదు. ఎందుకంటే ప్రజాస్వామ్య భావన పలుసందర్భాల్లో అపహాస్యం చేయబడుతూనే ఉంది. దేశంలో కీలకమైన రైతులు, కార్మికుల విషయంలో తెచ్చిన చట్టాలు కూడా ఇందుకు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. మూడుసార్లు ఢిల్లీ సిఎంగా పని చేసిన కేజ్రీవాల్ను తీవ్రవాదుల మద్దతుదారుగా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అర్బన్ నక్సలైట్ గా ముద్రవేయడం ప్రతిపక్షాలను సహించలేని అసహనం నుండి ఉద్భవించిన విమర్శలే. ఇవన్నీ పాలకుల తీరుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

అయితే ముందే చెప్పినట్లుగా... ఒక హక్కును మనం కోరుకోవాలంటే దానికి చట్టంలోనైనా సంప్రదాయంలోనైనా గుర్తింపు ఉండాలి. రెండింటిలోను లేని హక్కు మనకు కావాలంటే రెండింటినీ గుర్తించని వారి అండ కావాలి. ఈ విషయం సరిగ్గా ఇప్పుడు మావోయిస్టులు, పాలకులు అన్వయించుకున్నప్పుడు ఖచ్చితంగా ఒక ప్రశ్న తలెత్తుతుంది. మావోయిస్టులు చట్టంలోనూ, సంప్రదాయంలోనూ లేని హక్కు కోసం వారి ఆచరణ ఉన్నట్లు పాలకులు భావించినట్లైతే మరి ఏ చట్టంలోను ఏ సంప్రదాయంలో ఉన్న హక్కులాగా ఆపరేషన్ కగార్ పేరుతో పాలకులు మావోయిస్టులపై యుద్దానికి దిగినట్లు..? చట్టంలో ఉన్నహక్కును, ప్రజాస్వామ్యయుతంగా, రాజ్యాంగబద్ధంగా, రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛా హక్కును ఉపయోగించుకునే మేధావులు, జర్నలిస్టులు, రచయితలు, ప్రజాస్వామ్యిక వాధులపై అర్బన్ నక్సల్స్ ముద్రవేసి, ఆ పేరుతో చంపడమో, లేక బంధించడమో, లేక కేసులు పెట్టి భయపెట్టడమో చేస్తున్నారంటే ఏ చట్టంలోని, ఏ సంప్రదాయంలోని హక్కుతో పాలకులు చేస్తున్నట్లు..? ఇప్పటివరకు అధికారిక సమాచారం ప్రకారం 20214 %-% 2022 మధ్యకాలంలో దేశవ్యాప్తంగా 8719 'ఉపా' కేసులు నమోదయ్యాయంటే అతిశయోక్తి కాదు. అయితే వాటిలో శిక్షలు పడినవి 222 మాత్రమే. ఆ ఎనిమిదేండ్లలో 14,809 మంది ఉపా కింద అరెస్టయితే, 356 మందిపైనే నేరాభి యోగాలు రుజువయ్యాయి. ఉపా కేసుల బనాయింపు పాలకుల కనుసన్నల్లోనే సాగుతోందనడానికి ఈ గణాంకాలే నిదర్శనం. ఈ చర్యలను ప్రజాస్వామ్య పాలనకగా చూడగలమా..?

ఇక మావోయిస్టులపై యుద్ధంలో 2000వ సంవత్సరం నుండి 2025 మార్చ్ 21 వరకూ భారత దేశవ్యాప్తంగా 5549 సంఘటనలు నమోదు అయినట్లు ఒక అంచన. ఈ సంఘటనలల్లో పోలిసులు, భద్రత దళాల మరణాల సంఖ్య 2704 కాగా, మావోయిస్టుల మరణాల సంఖ్య 4712 మందిగా ఉన్నది. ఈ ప్రాణ నష్టానికి, ఈ యుద్దానికిఈ పేరుతో సమాజంలో ఉన్న అలజడికి ఇరుపక్షాలు బాధ్యులే అనేది గుర్తించాలి. మావోయిస్టులు చట్టం, సంప్రదాయంలోనూ రెండో హక్కు కోసం ఉద్యమించడం నేరమైనప్పుడు, ఒక భావజాలాన్ని యుద్ధంతో అంతమొందించాలని చూడటం కూడా పాలకులకు తగదు. ఇది మావోయిస్టులు కోరుకునే హక్కులాగే పాలకులు కూడా మరో హక్కు కోసం చేస్తున్నట్లుగా భావించాల్సి వస్తుంది. అది ఈ దేశంలో ఏ భావజాలం లేకుండా పాలకులు చెప్పే భావజాలమే ఫైనల్ గా ఉండాలని అది హక్కుగా భావించి చేస్తున్న యుద్ధం లాగా మిగిలిపోతుంది. అందుకోసమే అటు మావోయిస్టులు, ఇటు పాలకవర్గాలు ఆలోచించాల్సిన అవసరం ఉంది. యుద్ధం ఫలితాలు చరిత్రలో రక్తపు చరిత్రగా లిఖించబడుతున్నప్పుడు మరో పరిష్కార మార్గాన్ని ఎంచుకోవడానికి సిద్ధపడటంలో వెనుకాడాల్సిన అవసరం లేదు. అందుకే యుద్ధం కంటే శాంతియుత చర్చలతో రాజకీయ పరిష్కారానికి మావోయిస్టులు, పాలకులు సిద్ధపడాలి. అందుకు ఇరువర్గాలు సంసిద్ధంగా ఉండాలి. దేశవ్యాప్తంగా మేధావులు, ప్రజాస్వామిక వాదులు, పౌరసమాజం చర్చలకు దారులు వేయాలి. మావోయిస్టులు, పాలకులు అందుకు ద్వారాలు తెరువాల్సిన అవసరం ఉంది. అలాంటప్పుడే ప్రజాస్వామ్యానికి మేలు.

# అసమాన సేవాతత్పరుడు




జనరల్ కోదండర సుబ్బయ్య తిమ్మయ్య భారత సైన్యంలో ఒక విశిష్ట సైనికుడు. అయన 1957 నుండి 1961 వరకు భారత చైనా దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న సమయంలో భారత సైన్యంలో ఛీఫ్ ఇన్ ఆర్మీ స్టాఫ్‌గా కీలకమైన సేవలను అందించారు. రెండవ ప్రపంచ యుద్ధం పదాతి దళానికి నాయకత్వం వహించిన ఏకైక భారతీయుడు. ఆయన భారత సైన్యం అందించిన విశిష్ట అధికారిగా గుర్తింపు పొందారు. కొరియా యుద్ధం తరువాత, యుద్ధ ఖైదీలను వారి వారి దేశాలకు తిరిగి పంపే పనిలో ఐక్యరాజ్య సమితి విభాగానికి నాయకత్వం వహిం చారు. ఆర్మీ నుండి పదవీ విరమణ చేసిన తరువాత 1964 జూలై నుండి డిసెంబరు 1965 వరకు సైప్రస్ దేశంలో ఐక్యరాజ్య సమితి శాంతి సంరక్షక దళానికి కమాండ ర్‌గా నియమించ బడ్డారు. సైప్రస్ లో 18 డిసెంబరు 1965లో మరణించారు. ఆయన కర్ణాటక రాష్ట్రం కొడగు జిల్లా (పూర్వపు పేరు కూర్గ్) మద్దికెరి గ్రామంలో 1906, మార్చి 30వ తేదీన తిమ్మయ్య సీతమ్మ దంపతులకు జన్మించారు. తల్లి సీతమ్మ విద్యావంతురాలు, సంఘ సేవకురాలు. ఆమెకు బ్రిటిష్ ప్రభు త్వం కైసర్ - ఎ-హింద్ బిరుదును ప్రదానం చేసింది. ఆయ న అన్న పొన్నప్ప, తాను, తమ తమ్ముడు సోమయ్య ముగ్గురూ భారత సైన్యం లో అధికారులుగా పనిచేశారు. మెరుగైన విద్య అభ్యసించాలనే ఉద్దేశంతో తన 8వ యేటనే తమిళ నాడు రాష్ట్రం కూనూరులోని సెయింట్ జోసెఫ్ కాలేజీలో చేరారు. ఆ తర్వాత బెంగళూరు లోని బిషప్ కాటన్ బాయ్స్ స్కూలులో చదివారు. ప్రాథమిక విద్య ముగిసి న తరువాత డెహ్రాడూన్ లోని ప్రిన్స్ ఆఫ్ వేల్స్ రాయల్ ఇండియన్ మిలటరీ కాలేజీలో చేరారు. అక్కడి నుండి పట్టా పొందిన తరువాత ఆయన ఇంగ్లాండు లోని రాయల్ మిలటరీ కాలేజీకి తర్వాత శిక్షణ కోసం ఎంపిక చేయ బడ్డారు.

మిలటరీ శిక్షణ తరువాత 1926 ఫిబ్రవరి 4న అయనను బ్రిటిష్ ఇండియన్ ఆర్మీలో సెకండ్ లెఫ్టినెంట్‌గా నియమించారు. ఆ బ్యాచ్‌లో నియమింప బడిన వారిలో ఆయన తరువాత ఛీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా పనిచేసిన ప్రాణ్ నాథ్ థాపర్ ఉన్నారు. తిమ్మయ్య 19వ హైదరాబాద్ రెజిమెంట్‌కు చెందిన 4వ బెటాలియన్‌లో 1927 మే 28 న నియమించ బడ్డారు. 1928 మే 4 న ఇతడు లెఫ్టినెంట్‌గా పదోన్నతి పొందారు. 1930లో రెజిమెంటల్ సహాయాధికారిగా నియమించిన తరువాత తన నైపుణ్యంతో నార్త్ వెస్ట్ ఫ్రంటియర్ (నేటి పాకిస్తాన్) లోని పఠాన్ ఆదివాసీ తిరుగుబాటు దారులను అణచ గలిగారు. 1935 ఫిబ్రవరి 4న ఇతడు కెప్టెన్‌గా పదోన్నతి పొందారు. 1936 ఏప్రిల్‌లో ఇతడు మద్రాసులోని యూనివర్సిటీ ట్రైనింగ్ కార్ప్స్‌కు సహాయాధికారిగా బదిలీ కాబడ్డారు. తరువాత ఆయనను సింగపూర్ బెటాలియన్‌కు బదిలీ చేశారు. 1941లో ఆయనను ఆగ్రాలోని హైదరాబాద్ రెజిమెంటల్ సెంటర్‌లో సెకండ్ - ఇన్ - కామాం డ్‌గా నియమించారు. తరువాత ఇతనిని క్వెట్టాలోని స్టాఫ్ కాలేజీలో శిక్షణ కోసం పంపారు. అక్కడ అయన, అయన భార్య 1935 క్వెట్టా భూకంప బాధితులకు ఎనలేని సేవలను అందించారు. 1943లో ఆయనను మేజర్ పదవి లభించింది. ఇతడు 25వ పదాతి దళానికి గ్రేడ్2 స్టాఫ్ ఆఫీసర్‌గా నియమితుడైనారు. సైన్యంలో ఆ పదవిని వరించిన తొలి భారతీ యుడు తిమ్మయ్య. పదాతి దళం అడవులలో యుద్ధ శిక్షణను పొంది రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్ సేనలను బర్మాలో ఎదుర్కొంది. 1944లో అయన లెఫ్టినెంట్ కల్నల్‌గా పదోన్నతి పొంది బర్మాలో 8వ, 19వ హైదరాబాద్ రెజిమెంట్ లకు కమాండింగ్ ఆఫీసర్‌గా పనిచేశారు. 1945లో ఇతడు బ్రిగేడియర్ ర్యాంకుకు ఎదిగారు. యుద్ధంలో అయన సేవలకు గుర్తింపుగా డిస్టింగ్విష్డ్ సర్వీస్ ఆర్డర్‌ను ప్రకటించారు.

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆయనను స్వదేశానికి వెనుకకు రప్పించారు. 1947లో భారతదేశానికి తిరిగి వచ్చిన తరువాత పాకిస్తాన్ విభజన సందర్భంగా భారత్ పాకిస్తాన్‌ల మధ్య ఆయుధాలు, పనిముట్లు, సైన్యం పంపకాల కమిటీలో ఆయనను సభ్యుడిగా నియమించారు. దాని తరువాత సెప్టెంబర్ 1947లో మేజర్ జనరల్‌గా పదోన్నతి కల్పించి 4వ పదాతి దళానికి కమాండ్‌గా నియమించారు. 1948లో కాశ్మీర్‌లో జరిగిన భారత్-పాక్ యుద్ధంలో ఇతడు క్రియాశీలక పాత్రను నిర్వహించారు. 19వ పదాతి దళానికి కమాండర్‌గా వ్యవహరిస్తూ కాశ్మీర్ లోయ నుండి పాకిస్తాన్ సేనను తరిమికొట్టారు. షేక్ అబ్దుల్లా, బక్షి గులాం మొహమ్మద్, జవహర్‌లాల్ నెహ్రూలతో సత్సంబంధాలను ఏర్పరచుకున్నారు. డెహ్రాడూన్‌లోని ప్రతిష్టాత్మక ఇండియన్ మిలటరీ అకాడమీకి కమాండెంట్‌గా వ్యవహరించారు. ఆయనకు గల అపార అనుభవాన్ని పరిగణనలో తీసుకుని ఐకరాజ్య సమితి... తటస్థ దేశాల రిపాట్రియేషన్ కమీషన్‌కు ముఖ్యునిగా నియమించి కొరియాకు పంపింది. ఇది చాలా సున్నితమైన, అసాధారణమైన పని కావడంతో చాకచక్యంతో నెరవేర్చ గలిగారు. ఆయన స్వదేశానికి తిరిగి వచ్చి లెఫ్టినెంట్ జనరల్ హొదాలో జనరల్ ఆఫీసర్ కమాండింగ్, సదరన్ కమాండ్‌గా 1953లో నియమితుడైనారు. 1954లో ఇతనికి భారత ప్రభుత్వం పద్మ భూషణ్ అవార్డును ఇచ్చి సత్కరించింది. ఆయన 1957, మే 7న 6వ ఛీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా బాధ్యతలను చేపట్టారు. 1959లో అప్పటి కేంద్ర రక్షణ మంత్రి వి. కె. కృష్ణ మేనన్ తో ఏర్పడిన విభేదాల కారణంగా పదవికి రాజీనామా చేశారు. కానీ ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ అయన రాజీనామాను తిరస్కరించడంతో పదవిలో కొనసాగారు. 35 ఏళ్ల మిలటరీ సర్వీసు పూర్తి చేసుకుని 1961 మే 7న పదవీ విరమణ చేశారు. భారత సైన్యం నుండి పదవీ విరమణ తరువాత ఐక్యరాజ్య సమితి ఆయన సేవలను మరోసారి ఉపయోగించ తలపెట్టి, సైప్రస్‌లో ఐక్యరాజ్య సమితి సేన (ఖచీఖీ×భూ)లకు కమాండర్‌గా జూలై 1964లో నియమించింది. ఆ పదవిలో ఉన్న సమయం లోనే 1965, డిసెంబరు 17న మరణించారు. ఆయన పార్థివ దేహాన్ని అంత్యక్రియల కోసం బెంగళూరుకు తరలించారు. అయన స్మృత్యర్థం బెంగళూరు, పూనే, సైప్రస్‌లోని లార్నకా నగరాలలో కొన్ని వీధులకు జనరల్ తిమ్మయ్య రోడ్ అని నామకరణం చేశారు. 1966లో రిపబ్లిక్ ఆఫ్ సైప్రస్ ఇతని స్మారక తపాలా బిళ్ళను విడుదల చేసి గౌరవించింది.

## పండుగలను సంతోషంగా జరుపుకోవాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**


**మంచిర్యాల,మార్చి29(సూర్యరేఖ)** జిల్లాలో పండుగలను కుల మతాలకు అతీతంగా అందరు కలిసిమెలసి సంతోషంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శనివారం రాష్ట్ర ప్రభుత్వంచే జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి,జిల్లా మహిళ,శిశు,వయోవృద్ధులు,దివ్యాంగుల సంక్షేమశాఖ అధికారి రౌఫ్ ఖాన్,మండల తహసీల్దార్ రఫతుల్లా,ముస్లిం మత పెద్దలతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో అన్ని పండుగలను మత సామరస్యంతో ప్రజలందరు కలిసిమెలసి సంతోషంగా జరుపుకోవాలని,ప్రతి పండుగను వేడుకలా నిర్వహించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,ముస్లిం మత పెద్దలు,ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ఇఫ్తార్ విందులో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సబ్బాని తరుణ్



**బెల్లంపల్లి,మార్చి29(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో తాజ్ వాలే మసీదులో బీఆర్ఎస్ పార్టీ టౌన్ యూత్ ప్రెసిడెంట్ సబ్బని అరుణ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించడం జరిగింది.ముస్లిం మదపెద్దలతో కలిపి ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని,ప్రతి ఒక్క ముస్లిం సోదర సోదరీమణులు ఈ రంజాన్ పండుగను చాలా ఆనందంగా జరుపుకోవాలని హిందూ ముస్లిం ఐక్యతను చాటాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బెల్లంపల్లి మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఆలీ భాయ్,టౌన్ జనరల్ సెక్రటరీ కాలిమ్,నాయకులు మద్దెల గోపి,పైడిమల్ల చంద్రశేఖర్,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ గా భాద్యతలు స్వీకరించిన డాక్టర్ ఎం.గోవర్ధన్



**రాజేంద్రనగర్,మార్చి 29** రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియే ట్ డీన్ గా డాక్టర్ మంతటి గోవర్ధన్ నియమితులయ్యారు. శనివారం ఈ మేరకు విశ్వవిద్యాలయు వైస్ చాన్స్ లర్ ప్రొఫెసర్ అల్దాక్ జానయ్య నియమించారు. డాక్టర్ గోవర్ధన్ 1985-89 బ్యాచ్ పూర్వ విధ్యార్థి కావడం విశేషం. శాస్త్రవేత్తగా 05000 కుసుమ, ఆముదము, గోధుమ పంటలపై విరివిగా పరిశోధనలు చేపట్టారు. కంపాసాగర్ పరిశోధిన స్థానం ఏర్పాటుతో కీలక పాత్ర పోషించి, ఆయకట్టు రైతులకు లబ్ధిదాయక పంటలపై,మెట్టవరి పై,దుక్కి అవసరం లేని మొక్కజొన్న పంటపై విపు లంగా పరిశోధనలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల ఆదాయం రెట్టింపు చేయాలని, పంటలకు బదులుగా సమగ్ర వ్యవసాయం చేపట్టాల ని,ప్రతి జిల్లాకు నమూనాలను తయారు చేశారు.చిన్న సన్న కారు రైతుల కల నాబార్డు బ్యాంకు ద్వారా పది లక్షల రూపాయలు అప్పుగా ఆయివ్వా లని 'బ్యాంకువారి ఆదేశాలకు యిప్పించారు.రైతు కుటుంబ నేపథ్యం దేశంలో మంచి పేరున్న దేశంలో పేరుగాంచిన వ్యవసాయ కళాశాలకు అసోసిమేట్ డీన్ గా నియమించడం విశ్వ విద్యాలయానికి ఎంతో మేలు ఈ సందర్భంగా డాక్టర్ గోవర్ధన్ మాట్లాడుతూ...వ్యవసాయ కళాశాల ఉన్నతికి ఉన్నతమైన పరిపాలన అందించేందుకు కృషి చేస్తానన్నారు.

## కుష్టు వ్యాధిని ప్రారంభంలోనే గుర్తిస్తే నివారణ సాధ్యం..

**మందమర్రి,మార్చి 29(సూర్యరేఖ)** కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న రోగులను ముందుగానే గుర్తించి సకాలంలో వైద్యం అందిస్తే వ్యాధిని నివారించవచ్చునని లెప్రసీ రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ సాగర్ తెలిపారు. కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమంలో భాగంగా శనివారం మందమర్రి పట్టణంలోని యాపల్,మండలంలోని మేడారం పి.ఆర్. సిలను ఆయన సందర్శించి లెప్రసి వ్యాధిగ్రస్తులకు మందులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...లెప్రసీని ఆదిలోనే గుర్తిస్తే నివారణ సాధ్యపడుతుందని,మందులతో జబ్బును నయం చేయవచ్చనిసూచించారు.మండల వ్యాప్తంగా ఎవరైనా వ్యాధిగ్రస్తులు వ్యాధి సోకినట్ల యితే స్థానిక వైద్యులను సంప్రదించాలని అపోహలు పెట్టుకోవద్దని అన్నారు. చర్మంపై స్పర్శ నొప్పి దురద లేని మచ్చలు,చెవులపై వీపుపై ఎదపై నొప్పిలేని బుడుగులు నొప్పిగా ఉన్న నరములపై లక్షణాలకు ప్రభుత్వపరంగా వైద్యశాలల్లో అన్ని మాత్రలు ఉచితంగా అందజేస్తామని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు రమేష్, మానస మధు, శ్రీ రాగవయ్య,కే.వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం





**బెల్లంపల్లి,మార్చి29 (సూర్యరేఖ)** తెలుగువారి ఆత్మగౌరవం కోసం ఒక మహనీయుడి విజన్ నుంచి పుట్టిన పార్టీ తెలుగుదేశమని టి.మణిరాం సింగ్,దాసరి శ్రీనివాస్ తెలిపారు.తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బెల్లంపల్లిలో ఘనంగా నిర్వహించారు.అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ...పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అధికారం దక్కించుకున్న ఏకైక పార్టీ టిడిపి అని,ఎన్టీఆర్ లాంటి వ్యక్తి మళ్లీ పుట్టారన్నారు. తెలుగువారు ఉన్నంత వరకు పార్టీ ఉంటుందని పేర్కొన్నారు.టిడిపిని లేకుండా చేయాలని చూసినవారు కాలగర్భంలో కలిసిపోయారని తెలిపారు.అదేవిధంగా తెలుగుదేశం పార్టీ ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటీ హాస్టల్స్ విద్యార్థులకు ఇఫ్తార్ విందు





**జటాయు కాస్మెటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మేనేజ్మెంట్ మమత యాదవ్**

**బెల్లంపల్లి,మార్చి 29 (సూర్యరేఖ)**జటాయు కాస్మెటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బండి లక్ష్మణ్ మమత యాదవ్ ముస్లిం మైనారిటీ హాస్టల్స్ లోని విద్యార్థులకు ఇఫ్తార్ విందును ఇవ్వడం జరిగింది.అలాగే జటాయిక్ కాస్మెటిక్స కంపెనీ ప్రొడక్ట్స్ బాడీ వాష్ జటాయు డిటర్జెంట్ స్టూడెంట్స్ కి పంపిణీ చేశారు.వారికి రంజాన్ శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. జటాయు కాస్మెటిక్స్ ఫ్రాంచైజీస్ వచ్చే నెల నుండి పట్టణాల వారీగా ఫ్రాంచెస్ అవకాశం అందరికీ ఇస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బెల్లంపల్లి సిఐ,ఒకటవ టౌన్ సిఐ దేవయ్య హాజరయ్యారు.విద్యార్థులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని తాజ్ బాబా సేవా సమితి అధ్యక్షులైన ఉస్మాన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండరాజు, సతీష్,బాలక్ కిషన్,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి




**ఉప్పల్,మార్చి 29 (సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ లోని శేషసాయినగర్ లో ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.శనివారం శేషసాయినగర్ కాలనీ సంక్షేమ సంఘం, ఏ.శ్రీనివాస్ రెడ్డి,పవన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా నిర్వాహకులను రజితపరమేశ్వర్ రెడ్డి అభినందించారు.కార్యక్రమంలో ఎం.మోహన్ రెడ్డి, నరసయ్య, భీమనాయక్,వెంకటేశ్వర్ రెడ్డి,విప్లవ్ రెడ్డి,ప్రశాంత్, నరసింహా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సందీప్,యాదవ్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి, హనుమంత రావు,హనుమంత్, రఘు,రంగుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంఏ జలీల్ పాషా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు..




**రామంతపూర్,మార్చి29(సూర్యరేఖ)** రామంతపూర్ శ్రీనగర్ కాలనీలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం.ఏ జలీల్ పాషా ఆధ్వర్యంలో ఆయన నివాసం శ్రీనగర్ కాలనీలో శుక్రవారం రాత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం శాంతి సామరస్యాల మధ్య ఉపవాస దీక్షలు కొనసాగు అని పేర్కొన్నారు. మతాలకతీతంగా జరుపుకునే ఇఫ్తార్ విందుకు నియోజకవర్గంలోని అన్ని డివిజన్ నాయకులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో చిలుకానగర్ డివిజన్ కు చెందిన మము కిరణ్,పర్వీన్ అల్తాఫ్ మనం, మైమూద్ అఫ్రోజ్,షరీఫ్,షబ్బీర్,జావీద్,ఇర్ఫాన్, సుదర్శన్,సలీం,ఉప్పల్ డివిజన్ మెంబెర్స్ – అఫ్సర్, మౌలానా,వహీద్,మహమ్మద్,శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మెంబెర్స్ – యాదగిరెడ్డి,జంగా రెడ్డి, అంజహ, చెంచుల్,శ్రీనగర్ కాలనీ అధ్యక్షులు సంతోష్ ,అజ్మత్, ప్రవీణ్, రబ్బానీ రఫీక్, వాసీద్, ఇస్మాయిల్, వాశీమ్, లతీఫ్,ముజుఫర్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రల వద్ద పటిష్ట బందోబస్తు..



**రామయంపేట,మార్చి 29 (సూర్యరేఖ)** పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాల వద్ద రామాయంపేట పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.విద్యార్థులు కాకుండా ఎవరు వచ్చిన లోపలికి అనుమతి ఇవ్వడం లేదు. మాస్కాపింగు పాల్పడకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఇలా ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం వల్ల మాస్ కా పింకు అవకాశం ఉండదని,మంచి లక్ష్యంతో చదువుకొని ఉత్సాహంగా పరీక్షలు రాసే విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రామయంపేటకు చేరిన సన్న బియ్యం..



**రామాయంపేట,మార్చి 29 (సూర్యరేఖ)** సన్న బియ్యం రేషన్ షాపుల్లో ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేసింది.ఇందులో భాగంగా రామయంపేట మండలానికి సంబంధించి సన్న బియ్యం గోదాములకు రావడం జరిగింది. రామాయంపేట,నిజాంపేట,చిన్న శంకరంపేట మండలాల్లో 68 రేషన్ దుకాణాలు ఉండగా 6500 క్వింటాళ్ల సన్న బియ్యం సరఫరా చేసినట్లు అధికారులు తెలిపారు.వచ్చే నెల ఒకటో తేదీ నుండి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం సరఫరా చేయనున్నట్లు తెలిపారు.

## చైతన్య భారతి హైస్కూల్ లో ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు..



**ఉప్పల్,మార్చి29 (సూర్యరేఖ)** చైతన్య భారతి హైస్కూల్ లో విశ్వ వాసు నామ సంవత్సర ఉగాది వేడుకలు ఉప్పల్ డివిజన్ లోని గణేష్ నగర్ కాలనీలో గల చైతన్య భారతి హైస్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం ఉగాది వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. విద్యార్థులు సంప్రదాయ దుస్తులను ధరించి ఆరు రుచులు కలిగిన ఉగాది పచ్చడి తయారు చేసి విద్యార్థులందరికీ సేవించడం జరిగినది.ఈ ఉగాదిని పురస్కరించుకొని పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ వేముల కొండ వెంకన్న గౌడ్ మాట్లాడుతూ...ఉగాది యొక్క విశిష్టతని విద్యార్థులందరికీ తెలియజేయడం జరిగిందని తెలిపారు.మన నిత్యజీవితంలో మనకు తీపి జ్ఞాపకాలు,మమకారం అవన్నీ విషయంలో ఉగాది యొక్క విశిష్టత తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు బట్టలు పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,మార్చి29(సూర్యరేఖ):** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా రంజాన్ పండగ సందర్భంగా తన సొంత నిధులతోని మసీదుల ఇమామ్,ముర్షిద్‌లకు బట్టల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు, మించ కృష్ణ గౌడ్,రంగ భాస్కర్ గౌడ్,బూతుకూరి సాయి గౌడ్,హరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాప్ లపై నిఘా ఎక్కడ.?





**గ్రామాల్లో పేదోడి కడుపు కొడుతున్న బెల్ట్ షాపులు.?**
**గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాల జోరు..**
**ఎక్సైజ్ అధికారుల జాడ ఎక్కడ..?**

**కొల్చారం,మార్చి 29 (సూర్యరేఖ)** గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుంది.రోడ్ల పైనే గ్లాసులు గలగలలాడుతున్నాయి.వందల సంఖ్యలో వెలసిన బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి.మండల పరిధిలో వీధికి ఒక బెల్టు షాపు.పేరుకె కిరాణా దుకాణం.. నడిపేది మద్యం బెల్ట్ దందా..షాపు నిర్వాహకులకు మూడు పువ్వులు..ఆరు కాయలుగా..జోరుగా సాగుతోంది. కొల్చారం మండలం వివిధ గ్రామాల్లో బెల్ట్ షాపులు హద్దు అదుపు లేకుండా వెలుస్తున్నాయి. మద్యం క్రయ విక్రయాలు జోరుగా కొనసాగిసు న్నారు.దీంతో ఉదయం నుంచి మొదలుకొని రాత్రి వరకు మద్యం అమ్మకాలు జోరుగా సాగుతుండ డంతో బెల్టుషాపులలో మద్యం ఏరులై పారుతోంది బెల్ట్ షాపుల్లో మద్యాన్ని అరికట్టేలా చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ అధికారులు,ఈ పని మాది కాదన్నట్టు నేల నాడు వారి మామూళ్లు రాకపోవడంతో అప్పుడు ఏదో దాడి చేస్తున్నట్టు నటించి వారి మామూళ్ళు వారికి రాగానే ఆ పక్క కన్నెత్తి చూడరని ప్రజలు వాపోతున్నారు. ఎక్సైజ్ శాఖ పరివేక్షణ తనిఖీలు లేకపోవడంతో బెల్టు షాపు నిర్వాహకులకు హద్దు అదుపు లేకుండా అధిక ధరలకు అమ్ముతూ మమ్మల్ని ఆపేది ఎవరు, అంటూ ఎక్సైజ్ శాఖ వారికి సవాల్ విసురుతు న్నారు.కూలీ చేసి జీవనం సాగిస్తున్న పేదోడి కష్టాన్ని మద్యం నిర్వహకులు దోసుకుంటున్నారు. మండలం పరిధిలోని కొన్ని గ్రామాలలో ఐదు నుండి పది బెల్టు షాపులు హద్దు అదుపు లేకుండ షాపులనిర్వహణ కొనసాగుతుందంటే, ఎక్సైజ్ అధికారుల పనితీరు ఎలా ఉందో మీరే అర్థం చేసుకోవచ్చు..గ్రామాల్లో ఎవరైనా చూస్తే కిరాణా దుకాణం లేదా హెటల్ అందులో నడిపేదంతా మద్యం వ్యాపారమే అందులో కూర్చోవడానికి మళ్లీ సిట్టిం గులు..వైన్ షాపులకె సిట్టింగులు లేవనే అధికారులు..బెల్ట్ షాపులు మాత్రం గ్రామాల్లో సిట్టింగులతో కొనసా గుతున్నాయి. ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్టుషాపులు సమయపాలన లేకుండా, తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు మద్యం అమ్మటం వల్ల గొడవలకు కారణం అవు తున్నాయి. గ్రామాల్లోని కూలీ పనులు చేసుకునే నిరుపేదలు బెల్టుషాపులకు అలవాటుపడి కూలీ పనులకు సైతం పోకుండా,నిత్యం గ్రామాల్లో మద్యం మత్తులో రోడ్డు మీద పడి తొర్లుతున్నారు. వైన్ షాపుల నుంచి మద్యం కొనుగోలు చేసి మద్యం బాటిల్పై ఎంఆర్పీ రేటు పైన రూ.30 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు.గ్రామాల్లో మద్యం అమ్మకాలు సిండికేట్గా మారడంతో బెల్టుషాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. హెటళ్లు,కిరాణా షాపులు బెల్టు షాపులుగా తయారవుతున్నాయి గ్రామీణ ప్రాంతాల బెల్ట్ షాపుల వారికి ఒక బాటిల్ పైన రూ.10 అదనంగా తీసుకొని విక్రయిస్తున్నారు. మద్యం షాపులను రహదారులు దేవాలయాల పక్కన నిర్వహించరాదని అధికారికంగా వెల్లడించినప్పటి కి, గ్రామాల్లో రోడ్ల పక్కనే దర్జాగా మద్యం విక్రయిస్తున్నా, సంబంధిత ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో ఉండి పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.బెల్ట్ షాపులు నిషేధించే శాఖ పని చేయనప్పుడు ఆ శాఖకు జీతాలు ఎందుకని సామాన్య ప్రజలు నిలదీస్తున్నారు.ప్రజలు ప్రభుత్వానికి చెల్లించే పన్ను రూపంలో నగదును ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తూ ఉంటే ఎక్సైజ్ శాఖ ఎందుకు పని చేయటం లేదని పలు ప్రజాసంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు. గ్రామాల్లో మద్యానికి బాని సైన కొందరు వ్యక్తులు అనారోగ్యం పాలవడంతో పాటు కుటుంబాలు అప్పుల కొరల్లో చిక్కుకోవడం, గొడవలు వంటి సంఘటనలు జరుగుతున్న గాని ఏమాత్రం బాధ్యత లేకుండా సంబంధిత శాఖ వ్యవహరిం చటం ఆశాస్పదంగా ఉందని, పలువురు ఆరోపిస్తు న్నారు. గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహించడం వలన మద్యానికి బానిసైన కుటుంబాలు అప్పుల పాలై రోడ్డున పడుతున్నా యి.గ్రామాల్లో మహిళలు వారి భర్తలకు ఎంత చెప్పినా తాగుడు మానకపోవడంతో వారు చేసేదే మీ లేకపుట్టింటికి వెళ్ళి పోతున్నారు. దాంతో భర్తలుమరి తాగుడుకు బానిసై రోడ్లపైనే తొర్లుతున్నారు.కాయ కష్టం చేసిన కష్టమంతా తాగుడికే దారపోస్తున్నారు. దీంతో వారి పిల్లలు కూడా తల్లిదండ్రులకు దూరమై రోడ్డున పడుతు న్నారు. ముఖ్యంగా యువత కూడా మద్యానికి ఆకర్షితులవుతున్నారు. గ్రామాల్లో ఎక్కువగా ప్రజల మధ్య అల్లరులు, గొడవలు జరుగడానికి మద్యం కారణమవుతోంది. బెల్టుషాపుల నిర్వా హకులపై ఎక్సైజ్ అధికారులు చట్టరీత్యా చర్యలు తీసుకోకుండా కాలయాపన చేయటం ఏమిటని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాలు పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు**
**తెలిపిన ఎమ్మెల్యే బండారి**

**ఉప్పల్,మార్చి29 (సూర్యరేఖ)** రంజాన్ పండుగ సందర్భంగా తన సొంత నిధులతో ఉప్పల్ నియో జకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల మసీదులకు చెందిన ఇమామ్ మౌజంలకు బట్టలు పంపిణీ చేశారు.చిల్కానగర్ డివి జన్ కు సంబంధించిన మస్జిదుల మౌజంలకు ఇమామ్లకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ఏఎస్ రావునగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో బట్టల పంపిణీ చేశారు.కార్యక్రమంలో మైనా రిటీ రాష్ట్ర నాయకులు బదిరుద్దీన్,మాస శేఖర్, పిట్టల నరేష్, చిల్కానగర్ డివిజన్ మస్జిద్,ల మౌలాలు మౌజంలు,ఎండీ. యూసుఫ్, ఎండీ. హనీఫ్ ఎండీ.గౌస్, ఎండీ. షఫీ, అసద్, ఎండీ. ఫారూఖ్ ఎండి ఒబేద్, మక్బూల్,ఎండీ. నాసర్, ఎండీ బిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఎంపీ ఈటల రాజేందర్

**ఉప్పల్,మార్చి 29(సూర్యరేఖ)** ఉప్పల్ భగాయత్ లో అమావాస్య సందర్భంగా శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆ కాలభైరవ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.





## విద్యుత్ షాక్ తగిలి వృద్ధుడు మృతి..



**రామాయంపేట,మార్చి 29 (సూర్యరేఖ)** రామయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయాన్ని శుభ్రం చేస్తుండగా పక్కన స్తంభానికి ఉన్న సపోర్ట్ వైర్ తగిలి గ్రామానికి చెందిన కిచ్చయ్యగారి మాధవరెడ్డి (73) మృతిచెందాడు. మాధవరెడ్డితో పాటు అతని భార్య భారతమ్మ ప్రతిరోజు దేవాలయాన్ని శుభ్రం చేస్తుంటారు. సుమారు 15 సంవత్సరాలుగా ఇద్దరు దంపతులు హనుమాన్ దేవాలయానికి సేవ చేస్తూ జీవనం గడుపుతుంటారని గ్రామస్తులు తెలిపారు. మృతి పట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ప్రతి ఉద్యోగి నిబద్ధతతో పని చేస్తే..ఆ సంస్థలు పురోగతి సాధిస్తాయి..



**రాజేంద్రనగర్,మార్చి 29** ప్రతి ఉద్యోగి నిజాయితీ,నిబద్ధతలతో పని చేస్తేనే సంస్థలు మంచి పురోగతిలో పయనిస్తాయని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జిసి హెచ్. విద్యాసాగర్ అన్నారు.వ్యక్తిగత జీవితం,వృత్తి జీవితం మధ్య సమన్వయం పాటిస్తూ బాధ్యతలు నిర్వర్తించాలని ఆయన అన్నారు. విశ్వవిద్యాలయంలో 29 సంవత్సరాల 6 నెలలుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ఈనెల 31వ తేదీన ఉద్యోగ విరమణ చేయనున్న సూపరిన్ టెన్ డెంట్ జె.ప్రభాకర్ రెడ్డి సన్మాన కార్యక్రమం శనివారం పరిపాలన భవనంలో జరిగింది.ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రభాకర్ రెడ్డిని సత్కరించారు. ఆయన ఇన్నాళ్లుగా విశ్వవిద్యాలయానికి అందించిన సేవల్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో బోధనేతర సిబ్బంది, ఔట్సోర్సింగ్ సిబ్బంది,ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ప్రభాకర్ రెడ్డి విశ్రాంత జీవితం ప్రశాంతంగా సాగాలని ఆకాంక్షించారు.

## రాజేంద్రనగర్ కమిటీ హాల్ లో బస్తీ దవాఖానను వెంటనే ప్రారంభించండి..

**హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషన్ ను కలిసిన**
**కార్పొరేటర్ బండారు శ్రీవాణి**



**రామంతాపూర్,మార్చి29(సూర్యరేఖ)** హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ కన్నన్ ను రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి శనివారం కలిసి రామంతాపూర్ లో బస్తీ దావఖానా ఏర్పాటు చేయాలని కోరారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...రామంతాపూర్ రాజేంద్రనగర్ లో కమిటీ హాల్ బస్తీ దావఖానా పనులు దాదాపు పూర్తి అయ్యాయని, వెంటనే బస్తీ దావఖానా ప్రారంభించాలని కోరినట్లు తెలిపారు.డివిజన్‌లో బస్తీ దావఖానాలలో డాక్టర్లు,మందులు అందుబాటులో ఉండట్లేదని, ఉండేలా చూడాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా కన్నన్ మాట్లాడుతూ...వెంటనే మేము ఇచ్చిన బస్తీ దావఖానాలను మంజూరు చేస్తామని చెప్పడం జరిగింది.డాక్టర్లు,వైద్య సిబ్బందికి బయోమెట్రిక్ అటెండెన్స్ పెడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం 30 మార్చి 2025

# కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి






తెలంగాణ ఉద్యమకారుడు నేర్దం భాస్కర్ గౌడ్

**ఉప్పల్,మార్చి 29 (సూర్యరేఖ)** తెలంగాణ ఉద్యమ ఫోరం ఆధ్వర్యంలో ఏప్రిల్ 12న జరిగే తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీని జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుడు నేర్దం భాస్కర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఉప్పల్ నుండి ఉద్యమకారుల బస్సు యాత్రను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఉప్పల్ రింగ్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఉద్యమకారునికి అమరులైన కుటుంబాలకు, ఉద్యమకారులకు 250 గజాలు ఇళ్ల స్థలాలు, ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు, పెన్షన్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సంవత్సరం గడిచిన ఏ ఒక్క హామీని ప్రభుత్వం అమరపరచలేదన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన మాటకు ప్రతి ఉద్యమకారునికి గుర్తింపు కార్డు అందజేసి తగిన గుర్తింపు కావాలని కోరారు. ఆనాడు సంపన్న కులాలు తెలంగాణ రాష్ట్రంపై వారి ప్రాణ త్యాగాలను కూడా లెక్కచేయకుండా రాష్ట్ర సాధించారని,మేధావులు, కవులు,విద్యార్థులు కుల సంఘాలు సకలజనుల త్యాగ ప్రతిరూపమే తెలంగాణ రాష్ట్రం తెలంగాణ ఉద్యమ కాలనీ వారి ఆత్మగౌరవానికి ప్రతిరూపంగా వచ్చిన రాష్ట్రంలో వారికి రావలసిన గుర్తింపుని గౌరవాన్ని వచ్చిన హామీని వెంటనే అమలు పరచాలని నేర్దం భాస్కర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ ఫోరం నిర్వాహకులు చీమ శ్రీనివాస్, సాయిబాబారెడ్డి, నారాయణ,జోసఫ్ తెలంగాణ ఉద్యమ మహిళలు, విద్యార్థులు, సంఘాలు ఉద్యోగ సంఘాలు, మేధావులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు




పరమేశ్వర్ రెడ్డి

**మల్లాపూర్,మార్చి 29 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ దుర్గ నగర్ నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసం, ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక అని పరమేశ్వర్ రెడ్డి అన్నారు. మల్లాపూర్ దుర్గనగర్ మస్జీద్ ఈ జమాల్ మసీద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి, ఉపవాస దీక్ష విరమింప చేశారు. అనంతరం పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...అన్ని మతాలు చెప్పేది ఒకటేనని మనుషులంతా సోదరా భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం మైనారిటీ సోదరులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ ఎండ్.న యీమ్, అల్తాఫ్, జాఫర్ ఫాస్సిద్దీన్. మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పరసాయి కిరణ్ గౌడ్,నెమలి అనిల్, కోయగూర బాలరాజ్, శ్రీకాంత్ రెడ్డి,పీజీ.సుదర్శన్ పర్వతాలు,ముజీబ్ జఫ్ఫార్,రఫీ,షఫీ,జానీభాయ్ రాజేష్ జేయంత్ ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శివశంకర మహాంమ్మాయి దేవాలయంలో ప్రతేక పూజలు,అన్న ప్రసాద వితరణ




ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

**ఉప్పల్,మార్చి 29 (సూర్యరేఖ)** ఉప్పల్ శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయంలో ఫాల్గుణ మాస అమావాస్య సందర్భంగా శ్రీ మహామ్మాయి దేవి ప్రత్యేక అలంకరణ,పడి,అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఉప్పోజి బలవంత చారి ఎంపీ ఈటల రాజేందర్,లకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు లలుకోట వెంకటా చారి,మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి,ఉప్పోజి రాజు గొపాల్ చారి, శ్రీనివాస్, మధు,పల్లెర్ల గోపి, చిరంజీవి,చోల్లేటి బ్రహ్మ చారి,పురుషోత్తమ చారి శ్రీనివాస్, శ్రీధర్, రాజ మలేష్ చారి చంద్రమౌళి, రావిందర్ రెడ్డి, శమిర్ పేట ధర్మరెడ్డి, హనుమంతురెడ్డి, ఫణేందర్, శ్రీనివాస్ గౌడ్, బజారు జగన్నాథ్ గౌడ్,శ్రీనివాస్ రావు, బింగి దశరథ్ గౌడ్, ప్రభదత్,తురాయి దాసు,తీగ విఠల్ రావు,గుముడెల్లి నర్సింగ్ రావు,గౌనె అంజయ్య, శ్రీకాంత్,క్యాదరి ప్రమోద్ కుమార్ సాయిలు గోపాల్ రెడ్డి,మమిడ్ల బాల్ రాజు సురేష్ నర్సింహచారి,మహేష్ చారి ప్రకాశ్ అనిల్ రెడ్డి దువ్వల రామేష్ రాంప్రకాష్ రాజు, రమేష్ చారి, సంతొష్, సాయి నర్సింగ్ మల్లేశ్ సుత్తి రెడ్డి, పాపయ్యగౌడ్,శివ కుమార్ రావి తెలంగాణ సంపత్ అంజిరెడ్డి, కృష్ణ,చారి శ్రీనివాస్ రావు, బాల్ రాజు,ప్రశాంత్ కుమార్ కృష్ణ, మొహన్,క్రిష్ణ రెడ్డి,పసుపు నెటి రమేష్,పవన్ కుమార్, వెంకటేశ్, భవాని శంకర్, సాయిరాం సంతోష్, తదితర భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## రాంపూర్ హైస్కూల్ లో ఉగాది బాలకవుల సమ్మేళనం..



**నిజాంపేట,మార్చి29(సూర్యరేఖ)** మండల పరిధిలోని రాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం శ్రీ విశ్వావసు తెలుగు ఉగాది నామ సంవత్సర వేడుకలను ముందస్తుగా ఘనంగా జరుపుకున్నారు. తెలుగు భాషోపాధ్యాయులు యాడవరం చంద్రకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో "బాలకవుల సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల చక్కటి కవితాగానం అందరినీ ఆకట్టుకున్నాయి. విశ్వావసు తెలుగు నామ సంవత్సరంలో విద్యార్థులందరికీ మంచి చదువు,జ్ఞానం అభివృద్ధి కావాలని పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పబ్బోజి ఈశ్వరయ్య ఆకాంక్షించారు. కవి సమ్మేళనంలో కవితాగానం చేసిన బాల కవులకు కథల పుస్తకాలను బహుమతులుగా ప్రదానం చేశారు. విద్యార్థులందరికీ షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్,కుమారస్వామి,షాదుల్లా,పాల్గొన్నారు.

## యువత ఆన్లైన్ బెట్టింగ్ లకు పాల్పడొద్దు..

నిజాంపేట ఎస్ఐ శ్రీనివాసరెడ్డి..




**నిజాంపేట,మార్చి29(సూర్యరేఖ)** యువత ఆన్లైన్ బెట్టింగ్లపై మొగ్గు చూపొద్దని నిజాంపేట ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ ఆన్ లైన్ బెట్టింగ్ గేమ్ ల జోలికి వెళ్లి నిండు జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. ఐపీఎల్ మ్యాచ్ లు జరుగుతున్న ఆన్ లైన్ బెట్టింగ్,లకు పాల్పడి ఆర్థికంగా నష్టపోవద్దన్నారు. యువత బెట్టింగ్,లకు పాల్పడి చాలామంది యువకులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, తల్లిదండ్రులకు కడుపుకోత విధిస్తున్నారని తెలిపారు. ఆన్ లైన్ మోసాలకు బెట్టింగ్ లకు పాల్పడే వారిపై పోలీసులు కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## పాడుబడ్డ బావులను పూడ్చివేసేలా చర్యలు తీసుకుంటాం..

ఎంపీడీవో రాజిరెడ్డి




**నిజాంపేట,మార్చి29(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో ఎస్సీ కాలనీలో మూడు పాడుబడ్డ బావులు ప్రమాదకరంగా ఉన్నాయని, ప్రాణాప్రాయం జరిగే అవకాశం ఉందని ఎంపీడీవో రాజిరెడ్డి తెలిపారు. గ్రామంలో ఉన్న పాడుబడ్డ బావులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రమాదకరమైన బావులను సంబంధిత యజమానులకు నోటీసులిచ్చి పూడ్చే విధంగా చర్యలు చేపడతామని లేని పక్షంలో ఉపాధి హామీ పథకం కింద బావులు పూడ్చే పనులు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్రీనివాస్, కార్యదర్శి వెంకట నరసింహారెడ్డి,డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్,బైండ్ల రాజు,పంగ కుమార్,మహేష్, శ్రీనివాస్,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ దుర్గానగర్ లోని మజీద్ లో ఇఫ్తార్ విందు





పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి,నెమలి అనిల్ కుమార్

**ఉప్పల్ మార్చి29 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ దుర్గా నగర మజీద్ ప్రాంగణంలో పవిత్ర రంజాన్ ఉపవాస దీక్ష కార్యక్రమాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకి ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్, సొసైటీ సభ్యులు ఎంఏ.ముజీబ్, ఫసియుద్దీన్,జానీ భాయి,జాఫర్, మల్లాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పీజీ.సుదర్శన్,కోయలకొండ రాజేష్, పర్వతాలు, నందు లాల్,మల్లాపూర్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి కిరణ్ గౌడ్,మల్లాపూర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి టి.శ్రీకాంత్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజ్ గౌడ్,జాయింట్ సెక్రటరీ వి.శ్రీనివాస్,సెక్రటరీ రుపేందర్ రెడ్డి, అజీమ్, సోహెల్,రఘు,సాయి,భరత్,ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదల,కష్టపడే తత్వం విద్యార్థులో ఉంటే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుతారు







రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల 'కాలేజ్ డే'
బిగ్ బాస్ ఫేం కల్ల అవినాష్

**రాజేంద్రనగర్,మార్చి 29** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల 'కాలేజ్ డే' శనివారం ఘనంగా నిర్వహించారు. విశ్వ విద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించిన 'కాలేజ్ డే'కు బిగ్ బాస్ ఫేం కల్ల అవినాష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ ఝాన్సీరాణి,డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ డాక్టర్ ఈశ్వరి, అసోసియేట్ డీన్ గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న డాక్టర్ గోవర్ధన్,పూర్వ అసోసియేట్ డీన్ డాక్టర్ నరేంద్రరెడ్డి కళాశాల ఓఎస్ఏ డాక్టర్ ప్రశాంత్ లు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ. పట్టుదల, కష్టపడే తత్వం ఉంటే జీవితంలో మనం అనుకున్న లక్ష్యాలను సాధిస్తామని అన్నారు.పలువురిని అనుకరిస్తూ మిమిక్రీ చేసి విద్యార్థులను అలరించారు.తాను నటనలో రాణించడానికి పడిన కష్టాలను ఈ సందర్భం గా పంచుకున్నారు. అలాగే డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ. విద్యార్థులు తమ ప్రతిభను మెరుగుపరచుకోవడానికి అవసరమైన నైపుణ్యాలను,శాస్త్రీయ దృక్పథాన్ని స్మార్ట్ వర్క్ ని, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పలు విభాగాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అలాగే విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక పోటీలు అలరించాయి.

# బెల్లంపల్లి పట్టణంలోని కాల్ టెక్స్ ఏరియాలో దొంగల బీభత్సం





**బెల్లంపల్లి,మార్చి 29 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణం కాల్ టెక్స్ ఏరియాలోని సాన శ్రావణ్ ఇంట్లో శుక్రవారం రాత్రి దొంగలు పడ్డారు.ఇట్టి సమాచారం అందుకున్న బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.అలాగే డాగ్ స్క్వాడ్ ను తెప్పించి దొంగల ఆనవాళ్ళకోసం వెతికించారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి రూరల్ సిఐ అఫ్జలుద్దీన్ మాట్లాడుతూ...శుక్రవారం రాత్రి సాన శ్రావణ్ అనే వ్యక్తి ఇంట్లో దొంగలు చోరికి పడినట్లు వారి ఇంట్లో నుండి 14తులాల నర బంగారు ఆభరణాలు,1 కీలో వెండి 20 వేల నాగదును, 2ద్విచక్ర వాహనాలు ఎత్తుకెళ్లినట్టు సిఐ వెల్లడించారు.దొంగలకోసం గలింపు చెర్యలు చేపట్టారు.సిఐ వెంట 2టౌన్ ఎస్ఐ మహేందర్, తాళ్ళగురిజాల ఎస్ఐ రమేష్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన సంఘ సేవకుడు గట్టు ప్రశాంత్..



**రామాయంపేట,మార్చి 29 (సూర్యరేఖ)** రామాయంపేట మండలం రాయిలాపూర్ గ్రామానికి చెందిన కుంటి నర్సింలు అనారోగ్య సమస్యలతో శుక్రవారం మరణించడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు గట్టు ప్రశాంత్ మృతుడి కుటుంబానికి రూ.4 వేలు ఆర్థిక సాయం చేశాడు. ఆర్థిక సాయం చేసినందుకు గట్టు ప్రశాంత్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గౌరు వినోద్ కుమార్,జిన్న తిరుపతి,గట్టు స్వామి షేర్పల్లి బూదయ్య,కొంతలపల్లి దయాకర్, రామస్వామి,ల్యాగల శ్రీకాంత్ సునీల్,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బచ్చురాజుపల్లి గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం..



**నిజాంపేట,మార్చి29(సూర్యరేఖ)** మండల పరిధిలోని బచ్చురాజుపల్లి గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని ఇన్చార్జ్ తాహసిల్దార్ రమ్యశ్రీ,స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి,ల ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో అంటరానితనం,జోగిని వ్యవస్థ,రెండు గ్లాసుల పద్ధతి బాణామతి,మూఢనమ్మకాలు,సైబర్ నేరాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.కుల వివక్ష చూపినట్లయితే అధికారుల దృష్టికి తీసుకురావాలని అట్టి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఇమాద్,హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్, కానిస్టేబుల్ నవీన్, మహేష్ బన్సీలాల్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి వైన్స్ లో చోరీ




**చేగుంట,మార్చి29(సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండలం చేగుంట బస్టాండ్ వడియారం శివారు మెయిన్ రోడ్డులో గల శ్రీ కనకదుర్గ వైన్స్ లో అర్ధరాత్రి చోరీ జరిగింది.దొంగలు అర్ధరాత్రి వైన్స్ షాప్ షటర్ తొలగించి లోనికి చొరబడి దొంగతనానికి పాల్పడి సుమారుగా రూ.50 వేల నగదుతో పాటు రూ.50 వేల మద్యం బాటిళ్లను తీసుకెళ్లినట్టు బాధితులు తెలిపారు.ఉదయం చోరీ విషయాన్ని గుర్తించిన స్థానికులు బాధితులకు సమాచారం అందించగా యజమాని స్థానిక చేగుంట పోలీసులకు సమాచారం ఇచ్చారు.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## బెల్లంపల్లి పట్టణంలోని కాల్ టెక్స్ ఏరియాలో దొంగల బీభత్సం



**బెల్లంపల్లి,మార్చి29(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణం కాల్ టెక్స్ ఏరియాలోని సాన శ్రావణ్ ఇంట్లో శుక్రవారం రాత్రి దొంగలు పడ్డారు. ఇట్టి సమాచారం అందుకున్న బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.అలాగే డాగ్ స్క్వాడ్ ను తెప్పించి దొంగల ఆనవాళ్ళకోసం వెతికించారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి రూరల్ సిఐ అఫ్జలుద్దీన్ మాట్లాడుతూ..శుక్రవారం రాత్రి సాన శ్రావణ్ అనే వ్యక్తి ఇంట్లో దొంగలు చోరికి పడినట్లు వారి ఇంట్లో నుండి 14తులాల నర బంగారు ఆభరణాలు,1 కిలో వెండి 20 వేల నాగదును 2 ద్విచక్ర వాహనాలు ఎత్తుకెళ్లినట్టు సిఐ వెల్లడించారు. దొంగలకోసం గలింపు చెర్యలు చేపట్టారు.సిఐ వెంట 2టౌన్ ఎస్ఐ మహేందర్,తాళ్ళ గురిజాల ఎస్సై రమేష్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చేగుంట మండలం ప్రజలకు విశ్వవాసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపిన

## మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్



**చేగుంట మార్చి 29 (సూర్యరేఖ)** విశ్వవాసు నామ సంవత్సర ఉగాది పండుగ పురస్కరించుకొని చేగుంట మండల ప్రజలకు విశ్వవాసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఉగాది మీ జీవితాన్ని ఆనందం, ఆరోగ్యం,శాంతితో నింపాలని కోరారు.కొత్త సంవత్సరం మీకు విజయాలు,సంతోషాన్ని తీసుకురావాలని భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు. మీకు,మీ కుటుంబ సభ్యులకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.ఈ కొత్త సంవత్సరం మీ జీవితంలో వెలుగులు నింపాలని,ప్రతి రోజు సంతోషంగా గడవాలని మనసారా కోరుకుంటూనాని చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ పేర్కొన్నారు.కొత్త సంవత్సరానికి నాంది పలుకుతూ,ఆధ్యాత్మికతను పెంపొందించుకునే పండుగ ఉగాది అన్ని చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ తెలిపారు.ఈ పండుగ రోజు చేసుకునే ఉగాది పచ్చడి షడ్రుచులతో కూడి ఆరోగ్యానికి మేలు జరుగుతుందని అన్నారు.షడ్రుచుల కలయిక..మనలోని భావోద్వేగాలకు ప్రతీక ఈ పచ్చడి..ఉగాది పండగ రోజున ప్రతీ ఒక్కరు ఉగాది పచ్చడిని సేవించడం ఆనవాయితీ..పంచాంగ శ్రవణం ద్వారా గ్రహాల ప్రభావాన్ని అర్థం చేసుకోవాలని శాస్త్రాలు చెబుతున్నాయని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ తెలిపారు.తెలుగువారి సంవత్సరాది..ఉగాది. సంస్కృత పదమైన 'యుగాది' కాలక్రమంలో 'ఉగాది' అయింది.'ఉ' అంటే నక్షత్రం,'గ' అంటే గమనం అని చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ సూచించారు.

# బహిరంగ ప్రదేశంలో మద్యపానం సేవించడం చట్టరీత్యా నేరం






### డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే కఠిన చర్యలు.. సిఐ శశిధర్ రెడ్డి

**మందమర్రి,మార్చి 29 (సూర్యరేఖ)** మందమర్రి సర్కిల్ పరిధిలోని రామకృష్ణాపూర్ కాసీపేట, దేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశంలో మద్యపానం సేవించినా, వాహనదారులు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడినా కఠిన చర్యలు తప్పవని సిఐ కె.శశిధర్ రెడ్డి హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు శనివారం సర్కిల్ కార్యాలయం ఆవరణలో సర్కిల్ పరిధిలో గత వారం రోజులలో డ్రంక్ అండ్ డ్రైవ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడి కేసులు కాబడిన 42 మందికి తాగి వాహనాలు నడపడం వల్ల జరిగే అనర్థాల గురించి కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ...మద్యం తాగి వాహనం నడిపితే డ్రైవర్ నియంత్రణ కోల్పోవడానికి ఆస్కారం ఉందని,తద్వారా ప్రమాదాలు సంభవించి ప్రాణ నష్టం లేదా తీవ్రమైన గాయాలు అయ్యే అవకాశం ఉందని తెలిపారు.పోలీసులు వివిధ రూపాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్న ప్పటికీ కొంత మంది పట్టించుకోకుండా ఇష్టానుసారంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి చిన్నచిన్న విషయాలలో గొడవలు పెట్టుకున్నా,రౌడీ యాక్టివిటీస్ జరిపిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి వ్యక్తులలో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని,మరల ఇలాంటి చర్యలకు పాల్పడే వ్యక్తుల పైన చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోనట్లు సిఐ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై ఎస్ రాజశేఖర్, కాసిపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, మందమర్రి అదనపు ఎస్ఐ ఎన్. శ్రీనివాస్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ఒకరోజు రిలే నిరాహార దీక్ష





**మందమర్రి,మార్చి29(సూర్యరేఖ)** పాలకవర్గం లేక మందమర్రి పట్టణంలో సంక్షేమం కుంటుపడుతుందని,వెంటనే మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ ఆధ్వర్యంలో ఒకరోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు.శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షకు పట్టణంలోని అఖిలపక్ష జేఏసీ నాయకులు, కులసంఘాల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్నికల సాధన కమిటీ సభ్యులు మాట్లాడుతూ. దశాబ్దంన్నర కాలంగా పట్టణంలో మున్సిపల్ ఎన్నికలు లేకపోవడంతో అధికారుల జవాబుదారీ తనం లోపించడంతో తమ సాధక బాధకాలు తీర్చడానికి ప్రతినిధి లేకుండా పోయారని,అభివృద్ధి ఆశించిన మేర జరగడం లేదన్నారు.ఈ విషయంపై ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే వివేక్ చొరవచూపాలని కోరారు. మందమర్రి ఎస్టి ప్రాంతాన్ని విభజించి కళ్యాణిఖని మున్సిపాలిటీగా ఏర్పాటు చేసి ఎన్నికలను వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ ఎన్నికలు జరిగేంత వరకు దశలవారీగా నిరసన కార్యక్రమాలు చేపడతామని ఐనప్పటికి ప్రభుత్వం స్పందించని పక్షంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరహాలో ఉద్యమిస్తామ ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికలు సాధన కమిటీ సభ్యులు,అఖిలపక్ష జేఏసీ నాయకులు,కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.






## ఘనంగా తేదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మందమర్రి,మార్చి29(సూర్యరేఖ)** తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మందమర్రి పట్టణంలో పార్టీ నాయకులు అట్టహాసంగా నిర్వహించారు.పట్టణంలోని సింగరేణి పాఠశాల ముందు గల పార్టీ జెండా వద్ద శనివారం ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించి,పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి కేకు కట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు.ఎన్టీఆర్ కు జోహార్లు అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షులు వాసాల సంపత్ మాట్లాడుతూ..పార్టీ స్థాపన నాటి నుండి నేటి వరకు జరిగిన పరిణామాలను గుర్తు చేశారు.కూడు,గూడు,నీడ ప్రతి పేదవారికి అందాలనే ఉద్దేశ్యంతో తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. ఇలాంటి కష్టాలు వచ్చినా తెలుగుదేశం పార్టీ ఎదుర్కొని నిలబడిందని,దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పాదయాత్ర చేసి కేవలం 9 నెలలోనే అధికారం చేపట్టి రైతులు రాజులుగా మారాలని మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించాలని ఎన్నో సంస్కరణలు చేసిన ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుందన్నారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ ను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగిస్తామని అలాగే రానున్న రోజుల్లో చంద్రబాబు నాయకత్వంలో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.అలాగే పట్టణంలోని పాత బస్టాండ్ ఏరియాలో తెలుగు యువత రాష్ట్ర నాయకులు సాగర్ వాసాల,బైరాజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు ఆర్ జయ సుకన్య,పట్టణ ప్రధాన కార్యదర్శి కారం రాజు,మహిళ పట్టణ ప్రధాన కార్యదర్శి జూపాక సంధ్య, భాగ్యలక్ష్మి,పారుపల్లి శ్రీను,జె స్వామి, చాట్లపల్లి రాజేష్,చోటు,సత్యనారాయణ,నల్లపు లింగయ్య, కళావతి, రమాదేవి సరోజ,బానక్క,రాణి,అమృత,రాజేశ్వరి,సన,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య టౌన్షిప్ వారి అద్భుత వెంచర్ "అయోధ్య"




**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,మార్చి29 (సూర్య రేఖ)** మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండలం లక్ష్మీపూర్ గ్రామంలో అయోధ్య రియల్ ఎస్టేట్ వారి అయోధ్య పేరుపై వెలిసిన వెంచర్ అన్ని సౌకర్యాలతో కూడుకొని ఆహ్లాదకరమైనటువంటి వాతావరణం కలిగి ఉన్న ప్రదేశంలో ఉండడంతో చాలామంది ఈ ప్లాట్లను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నట్టు ఇప్పటికే కొన్ని ప్లాట్లు అమ్ముడుపోగా తెలుగు వారికి ఉగాది కొత్త సంవత్సరం కావడంతో చాలామంది ఉగాదికి ప్లాట్లను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నట్టు ఆ వెంచర్ అయోధ్య టౌన్షిప్ యజమాన్యం చెంచు శ్రీనివాస్,హారతి రెడ్డి,శరత్ తెలిపారు. అయోధ్యరియల్ స్టేట్ అంటే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే కాకుండా నలు మూలల్లో వీరికి సంబంధించిన రియల్ ఎస్టేట్ వ్యాపారం అద్భుతంగా కొనసాగుతుండడంతో ఆ నమ్మకంతోనే లక్ష్మీపూర్ గ్రామంలో ఆహ్లాదకరమైనటువంటి వాతావరణంలో ప్లాట్ల కొనుగోలుదారులు ఆకట్టుకునేటట్లు వెంచర్ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.ముందుగా ప్లాట్లను కొనుగోలు చేసిన వారికి డిస్కౌంట్ ఆఫర్లు వర్తిస్తాయని తెలిపారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

**కుక్క తోకకు రాయి కడితే మారని చందంగా ఇసుక రవాణాదారుల పనితీరు..**
**ఫారెస్ట్ అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నా మారని అక్రమార్కులు..**



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,మార్చి 29 (సూర్యరేఖ )** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ఇంధన్ పల్లి రేంజ్ పరిధిలోని అటవి శాఖ అధికారులు ఓ వైపు అక్రమ ఇసుక రవాణా,అక్రమ కలప రవాణాపై కొరడా ఝులుపిస్తూ పట్టుబడిన వారిపై కేసును నమోదు చేస్తున్నప్పటికీ కొంతమంది అక్రమార్కులు ఇసుక,కలప అక్రమ రవాణా మాత్రం ఆపడంలేదు.అధికారులకు పట్టుబడి బయటకు రావడం తిరిగి అదే పని చేస్తుండటం చేస్తున్నారు.కుక్క తోకకు రాయి కట్టిన చందంగా అక్రమార్కులు వ్యవహరిస్తున్నారు.అధికారులు ఎన్ని చర్యలు తీసుకున్నా అక్రమార్కులను నిలువరించలేక పోతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.వారి ఆక్రమ దందాలు సాగించడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఒకరు,ఇద్దరు ఇల్లు కట్టుకోవడానికి రోడ్లు వేయడానికి అనుమతులు తీసుకున్నప్పుడు అధికారులు వారికి మినహాయింపు ఇచ్చారు కానీ అక్రమార్కులు ఇండ్లు కట్టేటటువంటి యజమానుల పేరు,రోడ్లు వేయిస్తున్న కాంట్రాక్టర్ల పేరు చెబుతూ ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతుండడం గమనర్హం. ఇలాంటి అక్రమార్కులు చేసే పనితనం అనుమతి తీసుకొని ఇల్లు కడుతున్న యజమానుల పేరు మంటగొలుపుతున్నారు.అధికారులు ఎంత నిఘా పెట్టిన అక్రమార్కులు అక్రమాలకు కొత్త దారిని ఎంచుకుంటూనే ఉన్నారు.ఇలా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతూ కొంతమంది ఇసుక దొంగలు కలమడుగు గోదావరి నుండి అక్రమ ఇసుక రవాణా చేస్తూ ఇందన్ పెల్లి ఫారెస్ట్ అధికారులకు పట్టుబడ్డారు.టీజీ19 3577, దాసరి అన్వేష్ తండ్రి సత్యనారాయణ జన్నారం, టీఎస్19టీఆర్7092, తిప్పని విశ్వాస్ తండ్రి చిన్న గంగయ్య బుట్టాపూర్, ఏపీ01ఆర్0755 పిడిని ముజ్జన్న తండ్రి లక్ష్మయ్య కలమడుగు ఈ నెంబర్లు గల ట్రాక్టర్లు అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతుండగా మూడు ట్రాక్టర్లను ఇంధన్ పెల్లి రేంజ్ కార్యాలయానికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఇంధన్ పెల్లి అటవీ క్షేత్ర అధికారి కారం శ్రీనివాస్ తెలిపారు.అక్రమ ఇసుక కలప రవాణాకు పాల్పడితే ఎంతటి వారైనా వదిలి పెట్టేది లేదని,రెండు రోజుల క్రితం ఇందన్ పెల్లి గ్రామ ప్రాంతంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న రిసార్ట్ వద్ద కొంతమంది అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించడానికి సిద్ధంగా ఉంచిన రెండు కలప దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు వారం రోజుల క్రితమే అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న మొర్రిగూడకు చెందిన ఉపేందర్ అనే వ్యక్తి చెందిన ట్రాక్టర్ గా గుర్తించారు.ఈ మేరకు స్వాధీనపరచుకొని కేసు నమోదు చేయడం జరిగిందని అధికారులు తెలుపుతున్నారు.ఇందన్ పెల్లి గ్రామం నాయకపుగూడ నుండి అక్రమ కలప,అక్రమ తడకల రవాణా జోరుగా సాగుతున్నట్లు తమకు సమాచారం ఉందని,ఆ గ్రామంపై నిఘా ఏర్పాటు చేసి అక్రమాలకు పాల్పడేటటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో సామాజిక అంశాలపై కనువిప్పు



**మందమర్రి,మార్చి29(సూర్యరేఖ)** సమాజాన్ని పట్టిపీడిస్తున్న పలు సామాజిక రుగ్మతలపై పోలీస్ కళాబృందం సభ్యులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా నిలువరించేలా తమ ఆటపాటల ప్రదర్శన ద్వారా మండలంలోని తుర్కపల్లి గ్రామ ప్రజలకు కనువిప్పు కల్పించారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మందమర్రి పోలీసుల ఆధ్వర్యంలో శనివారం మండలంలోని తుర్కపల్లి గ్రామంలో పోలీసు కళాబృందం వారిచే ఆత్మహత్యలు మూఢనమ్మకాలు,అసాంఘిక కార్యకలాపాలు,గంజాయి నిర్మూలన,బాల్యవివాహాలు,సైబర్ నేరాలు,డైల్ 100 లాంటి వివిధ కార్యక్రమాలపై గాన,నృత్య రూపకంగా ప్రదర్శించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై శివనీతి రాజశేఖర్ పాల్గొని మాట్లాడుతూ..మంత్రాలు తంత్రాలు అంటూ కక్షలు కారుణ్యాలు పెంచుకొని లేనిపోని అనుమానాలతో దురుసుగా ప్రవర్తిస్తూ దాడులకు పాల్పడి ప్రాణాల మీదకు తెచ్చుకొని పోలీస్ కేసుల్లో ఇరుక్కుని జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు.మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇంట్లో ఉన్న యువకులు పిల్లలపై ఒక కన్నేసి ఉంచాలని,వారు ఎక్కడికి వెళ్తున్నారు.ఏం చేస్తున్నారు ఏలాంటి స్నేహితులతో తిరుగుతున్నారని గమనిస్తూ ఉండాలని సూచించారు. గూగుల్ పే,ఫోన్ పే చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాలపై జాగ్రత్తలు తీసుకోవాలని, హెల్మెట్, ఇన్స్యూరెన్స్,ఆర్సి పేపర్లు కచ్చితంగా ఉండాలని,డ్రంక్ డ్రైవ్ లో పట్టుబడితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్సై శ్రీనివాస్,పోలీసు సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసిన రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ ఉత్సవ కమిటీ సభ్యులు







**రాజేంద్రనగర్,మార్చి29** మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని విధాల సహకరిస్తారని మాజీ మంత్రి మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మాజీ మంత్రి,మహేశ్వరం శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని వారు మర్యాదపూర్వకంగా ఈ సందర్భంగా మహనీయులు బాబు జగ్జీవన్ రామ్,బి.ఆర్.అంబేద్కర్ ల జయంతి ఉత్సవాలకు రావాలని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యం,ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, కోశాధికారి మంగళవారం శ్రీనివాసులు కోరారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సూర్యం మాట్లాడుతూ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చొరవతోనే గత 2008 సంవత్సరం నుంచి రాజేంద్రనగర్ సర్కిల్లో జయంతి ఉత్సవాలకు ప్రభుత్వ నిధులతో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వారిని కలిసిన వారిలో జయంతి ఉత్సవాల వ్యవస్థపాక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్, మాజీ అధ్యక్షులు గోల్కొండ రాజ్ కుమార్, పంభాల రాజు,గడ్డం సామెల్, పచ్చ శ్రీనివాస్, నోముల రాము యాదవ్, అక్కేం రఘు యాదవ్, అరుణ్ ముదిరాజ్, మహేష్, ఆదిరాల రవి, జోగి శ్రీనివాస్,ఎడ్లకాడి చంద్ర శేఖర్, అసునూరి బాబురావు,బర్ల సుమన్, వెంకటర మణ, కవ్వగూడెం జనార్దన్, గౌతమ్, గుంటి రమేష్, నర్సింగ్ రావు తదితరులు ఉన్నారు.

## జాతర ఉత్సవాలకు ముస్తాబైన కోటమ్మ



**రామాయంపేట,మార్చి29(సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని గోల్పర్తి గ్రామంలో ఉగాదిని పురస్కరించుకొని శ్రీ కోటమ్మ తల్లి జాతర ఉత్సవాలకు ముస్తాబయింది.ప్రతి సంవత్సరం గ్రామంలో ఈ జాతర ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని గ్రామస్తులు తెలిపారు. ఉగాది పర్వదినం పురస్కరించుకొని ఆదివారం నాడు గ్రామంలో బోనాల ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు.అదేవిధంగా సోమవారం సాయంత్రం శ్రీ కోటమ్మ తల్లి దేవాలయం చుట్టూ బండ్ల ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని వారు తెలిపారు.ఈ జాతర ఉత్సవాలకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దీవెనలు పొంది ఈ జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలని గ్రామస్తులు తెలియపరచారు.

## జిల్లా ప్రజలకు పోలీస్ అధికారులకు ఉగాది మరియు రంజాన్ శుభాకాంక్షలు

**జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**

**మెదక్,మార్చి29(సూర్యరేఖ)** మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శనివారం నాడు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులకు తెలుగు సంవత్సరాది ఉగాది పండగ,రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేసినారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో తీపి చేదు షడ్రుచులు కలగలిపి ఆస్వాదిస్తూ శాంతి సౌభాగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండగ, ముస్లిం సోదరుల పవిత్ర మాసం రంజాన్ పండగలు ఏకకాలంలో వస్తున్నందున కులమతాలు వేరైనా మొదటిగా మనమందరం భారతీయులమన్న విషయాన్ని మరిచిపోవద్దన్నారు.వివిధ మతాలకు చెందిన పండగలు ఏకకాలంలో వస్తున్నాయని,ఒకరి మత సాంప్రదాయాలను మరొకరు గౌరవించినప్పుడే మత సామరస్యం నెలకొంటుందన్నారు. ఎలాంటి గొడవలకు తావులేకుండా కుల-మతాలకు అతీతంగా శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని ఎస్పీ గారు సూచించారు. సంఘ విద్రోహశక్తులు ఎవరైనా మతవిద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన, సామాజిక మాధ్యమాలలో పోస్టులు చేసినా వారిపైన చట్ట పరంగా కఠిన చర్యలుంటాయన్నారు. ప్రజలకు పూర్తి భరోసా భద్రత కల్పిస్తామని, పండుగల సందర్భంగా ఇతర మతస్తులను గౌరవిస్తూ పండగలు జరుపు కోవాలని,జిల్లా ప్రజలు ఐక్యతను చాటాలని,అలాగే పండగ సందర్భంగా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.



## మెదక్ జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన

**మెదక్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి**



**మెదక్,మార్చి29(సూర్యరేఖ)** తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం (శ్రీ విశ్వవసు నామ సంవత్సరం) సందర్భంగా మెదక్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.కొత్త ఏడాదిలో అందరికీ శుభమే జరగాలని ఆకాంక్షించారు.ఈ పండుగను ఆనందంగాను,ఉత్సాహంగా జరుపు కోవాలని,ప్రజలంతా ఆయురారోగ్యాలతోను,అష్టైశ్వర్యాలతోను తులతూగాలని అభిలాషించారు.

# జలమండలిని సందర్శించిన ట్రైనీ ఐఏఎస్ బృందం





**రాజేంద్రనగర్,మార్చి29** తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన 2023 బ్యాచ్ కి చెందిన ఏడు గురితో కూడిన ట్రైనీ ఐఏఎస్ బృందం జలమండలిని సందర్శించింది.ఒకరోజు ఒరియెంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ లో భాగంగా బుధవారం ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయానికి విచ్చేసి జలమండలి కార్యకలాపాల గురించి వారు తెలుసుకున్నారు. ఎండీ అశోక్ రెడ్డి బోర్డు పనితీరు, నగరానికి నీటి సరఫరా, ఎస్టీపీలు, మురుగు శుద్ధి నిర్వహణతో పాటు. భవిష్యత్తు ప్రణాళికలు,ప్రాజెక్టుల గురించి వారికి వివరించారు.కోటి 30 లక్షలకు పైగా జనాభా ఉన్న హైదరాబాద్ మహానగరానికి భారీ పైపు లైన్ల ద్వారా మంచి నీరు సరఫరా చేస్తున్న పద్ధతిని తెలిపారు.దీంతో పాటు నీటి శుద్ధి,వివిధ దశలలో నీటి శుద్ధీకరణ జరిగే ప్రక్రియ, క్లోరినేషన్,తుది దశగా హైదరాబాద్ కు భారీ మోటర్లతో పంపింగ్ వంటి అంశాల గురించి వివరించారు.నగర ప్రజలకు సుదూర ప్రాంతాల నుంచి సరఫరా చేసే విలువైన నీటిని వృథా చేయకుండా జలమండలి ఎప్పటికప్పుడు చేపట్టే అవగాహన కార్యక్రమాల్ని వివరించారు.వాన నీటి సంరక్షణ పద్ధతులను వివరించే థీమ్ పార్కును జలమండలి నిర్మించినట్లు పేర్కొన్నారు.ఈ థీమ్ పార్కులో భవిష్యత్తు తరాలకు వాన నీటిని ఎలా ఒడిసి పట్టాలో తెలిపే వివిధ పద్ధతుల్ని ఉన్నట్లు వివరించారు.వీటితో పాటు రాబోయే 25 ఏళ్లలో చేపట్టే భవిష్యత్తు కార్యాచరణ గురించి కూడా తెలిపారు.ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్ సమ్మర్ ఆక్షన్ ప్లాన్ లతో వేసవిలో హైదరాబాద్ నగరంలో తాగునీటి ట్యాంకర్ బుకింగ్ సరళి. డెలివరీ వివరాలతో పాటు గత ఏడాదికంటే 60 శాతం పెరిగినా 98 శాతం ట్యాంకర్లను 24 గంటల్లో డెలివరీ చేస్తున్నట్టు వివరించారు.అలాగే జలమండలి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీ-హైదరాబాద్ స్పెషల్ డ్రైవ్" కార్యక్రమం గురించి వివరించారు.జలమండలి పరిధిలోని అన్ని ప్రాంతాల్లో సిబ్బంది,అధికారులు సీవరేజ్ పైపులైన్లు, మ్యాన్ హెూళ్లలో పూడికతీత పనులు రోజూ చేపడుతున్నారని అన్నారు.ఒకవైపు రోజూ వారీగా వచ్చే ఫిర్యాదులను పరిష్కరించుకుంటూనే. మరోవైపు స్పెషల్ డ్రైవ్ కు సంబంధించిన పనులు చేస్తున్నారని చెప్పారు.ఈ ప్రోగ్రామ్‌లో ఇప్పటిదాకా 24,001 ప్రాంతాల్లో పనులు నిర్వహించారని, అందులో 3,156 కిలో మీటర్ల మేర సీవరేజ్ పైపు లైన్, 248.1 లక్షల మ్యాన్ హెూళ్లలో డీ-సిల్టింగ్ పనులు పూర్తి చేశారని వివరించారు.అలాగే ఈ కార్యక్రమం చేపడంవల్ల ఎంసీసీ వచ్చే సీవరేజ్ ఫిర్యాదులు తగ్గినట్టు ఈడీ చెప్పారు.ఈఎన్సీ అండ్ డైరెక్టర్ ఆపరేషన్ -2 వీఎల్ ప్రవీణ్ కుమార్.. జలమండలిలో చేపట్టిన వివిధ సంస్కరణలు, రెవెన్యూ,ఐటీతో పాటు ఇప్పటి దాకా చేపట్టిన ప్రాజెక్టులు కృష్ణా, గోదావరి హడ్కో రిజర్వాయర్లు, ఓఆర్ఆర్ ఫేజ్- 1, 2 ప్రాజెక్టులు,వంద శాతం మురుగుశుద్ధి కోసం చేసే ఎస్టీపీల ప్రాజెక్టుల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్, ఆపరేషన్స్-1 డైరెక్టర్ అమరేందర్ రెడ్డి,సిజిఎం (పి అండ్ ఏ) మహ్మద్ అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ ఎన్టీఆర్ దేశానికే ఆదర్శనీయులు





**రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.**

**రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి మేడం రామేశ్వరరావు**

**రాజేంద్రనగర్,మార్చి 29**ఉమ్మడి రాష్ట్రంలో టిడిపి ఎంతో కీలకంగా వ్యవహరించిందని రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి మేడం రామేశ్వరరావు అన్నారు.టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్ గూడ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.పార్టీ స్థాపన నాటి నుండి నేటి వరకు జరిగిన పరిణామాలను గుర్తు చేశారు. ఎన్టీఆర్ కు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. అనంతరం మేడం రామేశ్వరరావు మాట్లాడుతూ. నాడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీలకు ప్రత్యామ్నాయంగా టిడిపిని స్థాపించారని గుర్తు చేశారు.పార్టీని స్థాపించిన అనధికారంలోనే రావడం జరిగిందని అన్నారు.నేటికీ తెలంగాణలో టిడిపికి కార్యకర్తల బలం ఉందని అన్నారు.తిరిగి రాష్ట్రంలో టిడిపి జెండా ఎగిరే వరకు అందరూ సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.తెదేపా నేత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 1983 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించి, కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చారని గుర్తు చేశారు. నాడు ఎన్టీఆర్ అమలు జరిపిన సంక్షేమ పథకాలు నేడు ప్రపంచమంతా ఆదర్శంగా నిలిచాయని, నిరుపేదలు ఆర్థికంగా ఎదిగి సమాజంలో గౌరవంగా జీవించే అవకాశం కలిగిందని అన్నారు.సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతంతో పేదలు బడుగు బలహీన అట్టడుగు వర్గాల సంక్షేమ పథకాలకు నాంది పలికిన ప్రజా పార్టీ అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా వెలిగిన వ్యక్తి అని కొనియాడారు.సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని నినదిస్తూ. పేదల జీవితాలకు పెన్నిధిగా అన్నదాతలకు ఆశాదీపంగా, ఆడపడుచులకు అన్నగా, బడుగుల సంక్షేమానికి వినూత్న పథకాలెన్నో తెచ్చారని తెలిపారు. కాంగ్రెస్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు టీడీపీని స్థాపించారని అన్నారు. ఎన్టీఆర్ రాజకీయాల్లోనే కాకుండా సినిమా రంగంలో కూడా ఎనలేని కీర్తి సాధించారని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత టీడీపీకి దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో అనుగులే కృష్ణారెడ్డి,సోమవారం రాజ్‌కుమార్, చంద్రశేఖర్ రెడ్డి,అగిశెట్టి బాల్ రాజ్,నాగులపల్లి వెంకటేశం, ఎం.జయవంత్ రావు,బి.జంగయ్య,విజయ లక్ష్మి కె.కొండారెడ్డి, ఆర్. బాలప్ప, చంద్రశేఖర్ ఆంజనేయులు గౌడ్,ఎండి. ఆజామ్, మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిని ప్రారంభంలోనే గుర్తిస్తే నివారణ సాధ్యం..




**మందమర్రి,మార్చి 29(సూర్యరేఖ)**కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న రోగులను ముందుగానే గుర్తించి సకాలంలో వైద్యం అందిస్తే వ్యాధిని నివారించవచ్చునని లెప్రసీ రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ సాగర్ తెలిపారు.కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమంలో భాగంగా శనివారం మందమర్రి పట్టణంలోని యాపల్,మండలంలోని మేడారం పి.ఆర్.సిలను ఆయన సందర్శించి లెప్రసి వ్యాధిగ్రస్తులకు మందులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...లెప్రసీని ఆదిలోనే గుర్తిస్తే నివారణ సాధ్యపడుతుందని, మందులతో జబ్బును నయం చేయవచ్చని సూచించారు. మండల వ్యాప్తంగా ఎవరైనా వ్యాధిగ్రస్తులు వ్యాధి సోకినట్లయితే స్థానిక వైద్యులను సంప్రదించాలని అపోహలు పెట్టుకోవద్దని అన్నారు.చర్మంపై స్పర్శ నొప్పి దురద లేని మచ్చలు,చెవులపై వీపుపై ఎదపై నొప్పిలేని బుడుగులు నొప్పిగా ఉన్న నరములపై లక్షణాలకు ప్రభుత్వపరంగా వైద్యశాలల్లో అన్ని మాత్రలు ఉచితంగా అందజేస్తామని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు రమేష్,మానస,మధు,శ్రీ రాగవయ్య,కే.వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ వ్యవహారంతో యువకుడు ఆత్మహత్య

**రామకృష్ణాపూర్,మార్చి29(సూర్యరేఖ)** రామకృష్ణాపూర్ పట్టణంలోని అబ్రహం నగర్ లో గల తన తాత వద్దే ఉంటూ చదువుకున్న బొమ్మన వినయ్ (20) అనే యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గత కొంతకాలంగా ఒక అమ్మాయిని ప్రేమిస్తున్నాననీ తనను పెళ్లిచేసుకుంటానని తనకు చెప్పగా ఏదైనా ఉద్యోగం వచ్చాక పెళ్లిచేసుకోవాలని తన కొడుకు వినయ్ కు తల్లి సముదాయించింది.కానీ తనను త్వరగా పెళ్లి చేసుకోవాలని అమ్మాయి తరచుగా వినయ్ ని ఒత్తిడి చేయడంతో ఎలాంటి ఉద్యోగం లేని నా కొడుకు అ అమ్మాయిని పెళ్లి చేసుకుంటే ఆమెను పోషించే స్థితిలో లేను అనే మానసిక వేదనతో క్రుంగిపోయి తన తాత ఇంటిలో ఆత్మహత్య చేసుకున్నాడనీ మృతుడి తల్లి సంతోషిని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

## పిల్లుట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలకు ప్రవారి గోడ మంజూరు



**శివంపేట,మార్చి29(సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట్ మండలంలోని పిల్లుట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల యొక్క ప్రహరీ గోడ గ్రామ ప్రజల చిరకాల కోరిక సహకారం అయ్యింది.రూ.30 లక్షలతో ప్రహరీ గోడ వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక నిధుల నుండి మంజూరు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి నర్సాపూర్ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి,డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,గ్రామ అభివృద్ధి కోసం ముందుండే బొమ్మిడాల శంకరన్న గారికి పిల్లుట్ల గ్రామం తరపు నుండి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.పిల్లట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవ రెడ్డి తరపున యువ నాయకులు మురళి గౌడ్ టీం తరపున ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**శివంపేట,మార్చి29(సూర్యరేఖ)** శివంపేట్ మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన విభూది ఎల్లయ్య గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ నాలుగు రోజుల క్రితం మరణించడం జరిగింది. గ్రామస్తులు ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న ప్రజల ఆపద్బాంధవుడు శివంపేట్ మండల పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి తన సొంత డబ్బులు అక్షరాల రూ.5 వేలు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వంచ సత్యనారాయణ రెడ్డి,బజారి నర్సారెడ్డి, బజారి మల్లారెడ్డి,బజారి దినాకర్ రెడ్డి,బాలకృష్ణ గౌడ్, మొయినుద్దీన్, విభూది రాజు,ఎలకంటి వినోద్,ఎరుకలి బాలయ్య,బౌల సత్తయ్య,గ్రామ ప్రజలు,దంతాన్ పల్లి సివిఆర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లిం కుటుంబానికి పండుగ బహుమానం



**మందమర్రి,మార్చి29(సూర్యరేఖ)** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని చేయూత స్వచ్ఛంద సేవా సమితి కాసిపేట 1-1 గని సర్వే డిపార్ట్మెంట్ మెంట్ ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబానికి పండుగ బహుమానం అందజేశారు.శనివారం కాసిపేట గని ఆవరణలో నివసించే నిరుపేద ముస్లిం కుటుంబానికి పండుగ బహుమానంగా నిత్యావసర సరుకుల,కొంత నగదును అందచేశారు.ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు ఆడేపు రవీందర్,సెక్రటరీ అంకం రాజమల్లు,గని ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ మీణుగు లక్ష్మినారాయణ,బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, వర్కమెన్ ఇన్స్పెక్టర్ రంజిత్,హెడ్ ఓవర్మెన్ సోలంకి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బన్న లక్ష్మణ్ దాస్,సేవా సమితి సభ్యులు ప్రవీణ్, గణేష్,సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.





# క్షమించండి.. కన్నప్ప వాయిదా తప్పడం లేదు

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప సినిమా మరోసారి వాయిదా పడింది. వీఎఫ్ఎక్స్ కారణంగా సినిమా రిలీజ్ ఆలస్యం అవుతోందని విష్ణు సోషల్ మీడియాలో వెల్లడించాడు. చెప్పిన సమయానికి రావడం లేదని, అందుకు మన్నించాలని కోరాడు. 'అత్యున్నత విలువలతో కన్నప్ప సినిమాను మీ ముందుకు తీసుకురావాలని మేము ఎంతగానో ప్రయత్నిస్తున్నాం. అయితే కొన్ని కీలక సన్నివేశాలకు ఇంకా వీఎఫ్ఎక్స్ చేయాల్సి ఉంది. దీనికి మరికొంత సమయం పడుతుంది. ఫలితంగా సినిమా రిలీజ్ కాస్త ఆలస్యం అవుతుంది. మీరందరూ పరిస్థితి అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాము. శివ భక్తుడైన కన్నప్ప సినిమా చరిత్రను మీ ముందుకు తీసుకురావడానికి చిత్రయూనిట్ విశేషంగా కృషి చేస్తోంది. త్వరలోనే కొత్త రిలీజ్ డేట్ ప్రకటిస్తాం అని ఓ నోట్ షేర్ చేశాడు. విషయానికి వస్తే.. మంచు విష్ణు శివ భక్తుడు కన్నప్పగా నటించాడు. అక్షయ్ కుమార్ శివుడిగా, కాజల్ అగర్వాల్ పార్వతీదేవిగా యాక్ట్ చేశారు. ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మోహన్‌బాబు, ప్రభాస్, శరత్ కుమార్, మోహన్ లాల్, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రల్లో నటించారు. అవా ఎంటర్‌టైన్‌మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ పతాకాలపై మోహన్ బాబు నిర్మించారు. నిజానికి గతేడాది డిసెంబర్‌లో కన్నప్ప రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ పుష్ప 2 ఆగమనంతో వెనకడుగు వేసి మార్చికి రిలీజ్ చేస్తామన్నారు. అనంతరం ఏప్రిల్ 25న విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పుడు అనుకున్న సమయానికి రాలేమంటూ మరోమారు వాయిదా వేశారు.

# పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్‌కి పూనకాలే..!

ఒకప్పుడు పవన్ కళ్యాణ్ కనీసం ఏడాదికి అయిన ఒక సినిమా రిలీజ్ చేస్తూ ఉండేవారు. కాని ఆయన రాజకీయాలలోకి వచ్చాక సినిమాల సంఖ్య తగ్గించారు. ఇక ఉపముఖ్యమంత్రి బాధ్యత దక్కించుకున్న తర్వాత పవన్ కళ్యాణ్ సినిమాలు చేస్తారా లేదా అనే సందేహం కూడా అభిమానులలో కలుగుతుంది. అయితే ఇప్పుడు అభిమానులు అందరు కూడా ఓజీ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ మూవీకి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ ఒకటి బయటకు వచ్చింది. సుజిత్ దర్శకత్వంలో తనకిష్టమైన సబ్జెక్ట్ ఓజీ కాగా, ఈ మూవీ 50 శాతం షూటింగ్ ఎన్నికలకి ముందే పూర్తి చేశారట. ఇక ఇప్పుడు పవన్ ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు కాబట్టి ఈ సినిమా కోసం కాల్షీట్స్ కేటాయించడం కష్టం అవుతుంది. హరిహర వీరమల్లు విడుదలైన తర్వాత ఓజీకి కాల్షీట్లు కేటాయించి సెప్టెంబరులో విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నారు. మే-జూన్ నెలల్లో 25 రోజుల షెడ్యూల్‌తో షూటింగ్‌ని ముగించాలని నిర్మాతలు భావిస్తున్నారట. మరోవైపు ఈ సినిమాని సెప్టెంబర్‌లో గ్రాండ్‌గా రిలీజ్ చేయాలని మేకర్స్ అనుకుంటున్నారట. ఈ విషయం ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుండడంతో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో ప్రియాంక మోహన్ నాయికగా నటిస్తోంది. ఇమ్రాన్ హష్మి విలన్. సుజిత్ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై దానయ్య భారీ బడ్జెట్‌తో ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఓజీ సినిమానే పవన్ కళ్యాణ్ చివరి సినిమానా లేదంటే ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రం కూడా చేస్తారా అనేది తెలియాల్సి ఉంది. సనాతన ధర్మంపై దక్షిణాది రాష్ట్రాల్లో కూడా ప్రచారం చేయాల్సిన బాధ్యతలు పవన్ కళ్యాణ్‌కి ఉండగా, రానున్న రోజులలో ఆయన మరింత బిజీ కానున్నారట.



# పెళ్లిపై త్రిష హింట్ ఇచ్చిందా

## ఆ పోస్ట్‌తో అందరిలో అనేక అనుమానాలు!

చెన్నై చంద్రం త్రిష ఇప్పటికి సింగిల్‌గానే ఉంది. ఆమె తోటి హీరోయిన్స్ అందరు పెళ్లి పీటలు ఎక్కుతుండగా, త్రిష మాత్రం ఆ ఊసే ఎత్తడం లేదు. కాకపోతే అప్పుడప్పుడు మాత్రం తాను పెళ్లి చేసుకోబోతున్నట్టుగా హింట్ ఇస్తుంది. సినిమాలు తప్పితే ఇతర విషయాల గురించి పెద్దగా పట్టించుకోని త్రిష గురించి అప్పుడప్పుడు అనేక ప్రచారాలు జరుగుతుంటాయి. ముఖ్యంగా ఆమె పెళ్లి విషయంలో తరచూ ఏదో ఒక వార్త వినిపిస్తూనే ఉంటుంది. సోషల్ మీడియాలో ఆమె షేర్ చేసిన ఫొటోలు అభిమానులకి అనేక అనుమానాలు కలిగిస్తూ ఉంటాయి. త్రిష తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక ట్రెడిషనల్ ఫొటో షేర్ చేసింది. అందులో ఆమె ఆకుపచ్చ రంగు చీర ధరించి, శారీ కలర్ కు మ్యాచింగ్ గా మెడలో నెక్లెస్, చేతికి ఉంగరం ధరించి అచ్చం అతిలోక సుందరిలా కనిపించింది. ఇక ఆ ఫొటోకి ' ప్రేమ ఎల్లప్పుడూ గెలుస్తుంది' అని క్రేజీ క్యాప్షన్ ఇచ్చింది. త్రిష పోస్ట్‌తో అందరిలో అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. ఆమె నిజంగా పెళ్లి చేసుకుంటుందా, ఆమె తన అభిమానులకి ఏం చెప్పాలని అనుకుంటుంది. త్రిష పెళ్లికి సమయం ఆసన్నమైందా అని అభిమానులు రకరకాలుగా ముచ్చటించుకుంటున్నారు. ఇక తెలుగు, తమిళ్ భాషల్లో స్టార్ హీరోయిన్ గా రాణించిన త్రిష టాలీవుడ్ లో త్రిష దాదాపు అందరు హీరోల సరసన నటించి మెప్పించింది. చిరంజీవి, వెంకటేష్, బాలకృష్ణ లతోనే కాకుండా మహేష్ బాబు, పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్ లతో కూడా నటించి మెప్పించింది. ఈ మధ్య కాలంలో త్రిష టాలీవుడ్ కు దూరంగా ఉంటుంది. ఎక్కువగా ఆమె తమిళ్ సినిమాల పైనే ఫోకస్ పెట్టింది. మొన్నామధ్య పొన్నియన్ సెల్వన్ సినిమాలో నటించి మంచి హిట్ అందుకుంది. ఇప్పుడు తెలుగులో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న విశ్వంభర సినిమాతో టాలీవుడ్‌కి రీఎంట్రీ ఇస్తుంది. ఈ సినిమా తర్వాత త్రిష మళ్లీ టాలీవుడ్‌లో బిజీ కానుందా అనే అభిప్రాయం అభిమానులలో కలుగుతుంది. 1999లో నటిగా కెరీర్ స్టార్ట్ చేసిన త్రిష దాదాపు 15 సంవత్సరాలపాటు హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో 70కిపైగా సినిమాల్లో నటించింది ఈ అందాల ముద్దుగుమ్మ. 26 సంవత్సరాలుగా తన కెరీర్‌ను సక్సెస్‌ఫుల్‌గా కొనసాగిస్తున్న త్రిష చేస్తున్న పలు సినిమాలు ఇప్పుడు నిర్మాణంలో ఉన్నాయి. ఇప్పుడు త్రిష వయస్సు 41 కాగా, ఆమె ఎప్పుడు పెళ్లి చేసుకుంటుందా అని అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మొదటి సినిమాలో త్రిష ఎలాంటి ఫిజిక్‌తో కనిపించిందో ఇప్పటికీ దాన్నే మెయిన్‌టెయిన్ చేస్తుంది.

# ఆ కొద్ది మందిలో నేనున్నా.. అది నా అదృష్టం



కథా బలమున్న చిత్రాల్లో నటిస్తూ తెలుగు సినిమా అభివృద్ధిలో ఒక స్టార్ హీరోగా తన వంతు కృషి చేస్తానని అన్నారు హీరో విజయ్ దేవరకొండ ఢిల్లీలో ఓ మీడియా సంస్థ నిర్వహించిన 'వాట్ ఇండియా థింక్స్ టుడే' కార్యక్రమంలో గెస్ట్ గా పాల్గొన్నారు విజయ్ దేవరకొండ. హీరోగా తన సక్సెస్, గ్లోబల్ గా తెచ్చుకున్న గుర్తింపు, పాన్ ఇండియా ట్రెండ్ లో టాలీవుడ్ క్రియేట్ చేస్తున్న సెన్సేషన్ వంటి అంశాలతో పాటు తన కొత్త సినిమా "కింగ్ డమ్" విశేషాలు ఈ కార్యక్రమంలో తెలిపారు. హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ - హీరోగా గ్లోబల్ గుర్తింపు తెచ్చుకోవడం, ఇంతమంది అభిమానం పొందడం మాటల్లో చెప్పలేని సంతోషాన్నిస్తోంది. ఎంతోమంది ప్రతిభావంతులు ఉన్నా, ఏ కొద్ది మందికో దక్కే అవకాశమిది. మనం అన్నిసార్లూ సక్సెస్ ఫుల్ సినిమాలు చేయకపోవచ్చు. కానీ ప్రతి సందర్భంలో ప్రేమించే ఫ్యాన్స్ ఉండటం నా అదృష్టం. స్టార్ గా ఎదిగిన తర్వాత నాలో కలిగిన ఫీలింగ్ ఒక రిలీఫ్ లాంటిది. మనం సాధించాల్సింది సాధించిన తర్వాత దక్కే సంతృప్తి అది. ఇప్పుడున్న టెక్నాలజీలో ప్రపంచం చాలా చిన్నదైంది. మనం డ్రామాస్ చూస్తున్నాం, కొరియన్ బీటీఎస్ ను ఇష్టపడుతున్నాం. అలాంటప్పుడు సౌత్ సినిమాను నార్త్ ప్రేక్షకులు అభిమానించడంలో ఆశ్చర్యం లేదు. సక్సెస్, ట్రెండ్ అనేది ఒక సర్కిల్ అయితే అందులో ఇప్పుడు టాలీవుడ్ వంతు వచ్చింది. రేపు మరో ఇండస్ట్రీ లీడ్ తీసుకోవచ్చు. మన దగ్గర ప్రతిభావంతులైన దర్శకులు ఉన్నారు. నేను ప్రతి ఒక్కరితో వర్క్ చేయాలని అనుకుంటున్నా. దర్శకులు నాగ్ అశ్విన్, తరుణ్ భాస్కర్, సందీప్ రెడ్డి వంగా తమ మొదటి సినిమా నాతో చేశారు. ఇవాళ నేనిక్కడ ఉన్నానంటే వారి కాంట్రిబ్యూషన్ ఎంతో ఉంది. రాజమౌళి గారు బాహుబలి తీసినప్పుడు అదొక పెద్ద రిస్క్. దాని ఫలితం ఎలా ఉంటుందో తెలియదు కానీ సాహసం చేశారు. ప్రతి ఇండస్ట్రీ ఇలాంటి స్ట్రగుల్ పడాలి. అప్పుడే ట్రెండ్ క్రియేట్ చేయగలదు. నా కొత్త సినిమా "కింగ్ డమ్" టీజర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. తెలుగులో తారక్ అన్న, తమిళంలో సూర్య, హిందీలో రణ్ బీర్ కపూర్ తమ వాయిస్ లతో మా టీజర్ ను మరింత ఎఫెక్టివ్ గా చేశారు. వారి వాయిస్ వల్ల మా టీజర్ ఇంకా బాగా ఆడియెన్స్ కు రీచ్ అయ్యింది. ప్రేక్షకులకు సరికొత్త కథలు చెప్పాలి, టాలీవుడ్ సక్సెస్ లో నా వంతు కృషి చేయాలని ప్రయత్నిస్తున్నా. అన్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,